SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS:

ప్రతివారోత్సాహపరిచే
లిలీ
బార్లీబిస్కట్లు
లిలీ బిస్కట్ కంపెనీ వారు
విజయవాడ-2

ఆంధ్రపత్రిక

302160

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 128

నూతన ఫర్నిచరులలో
ఇనుపబీరువాలు, ఇనుపపెట్టెలు
క్యాషుబాక్సులు, మరియు
అన్నిరకముల ఆఫీసువస్తువులు
సరసమైనధరలకు
సప్లయి చేయబడును.
నమ్మకానికి స్థిరంబు
స్టాండర్డు సేఫ్ కంపెనీ
మధ్య షాపు : విజయవాడ-1
షోరూము: బస్ స్టాండ్ ఎదుట, విజయవాడ-2

విజయవాడ, శనివారం 7-8-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

హైదరాబాద్ సహా 7 పెద్ద నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్

అవసరమైన ఏర్పాట్లు ముగిసినవెంటనే అమలు: ముఖ్యమంత్రుల నిర్ణయం

బియ్యం, గోధుమకలిపి 12 ఔన్సులు తలసరి

రేషన్: ధాన్య సేకరణకు రాష్ట్రాలలో ఒకే పద్ధతి

న్యూఢిల్లీ, ఆగస్టు 6:

అవసరమైన ఏర్పాట్లు జరిగిన వెంటనే హైదరాబాద్‌తో సహా ఏడు ప్రధాన నగరాలలో పెద్దవారికి రోజుకు బియ్యం, గోధుమలు కలిపి 12 ఔన్సుల ఎంతూ ఇచ్చే పద్ధతిలో చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెడతారు.

ప్రధానమంత్రి అధ్యక్షతన నేడిక్కడ జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం ఈ నిర్ణయం గైకొన్నది.

కేంద్ర ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు జరిగిన ముఖ్యమంత్రుల సమావేశ నిర్ణయాలను ప్రకటిస్తూ, పై విషయం చెప్పారు. ఆయన ఇంకా యిలా పేర్కొన్నారు:—

ప్రధానదశలో 10 లక్షల జనాభాగల నగరాన్నిటిలో రేషనింగ్ అమలుజరుగుతుంది. హైదరాబాద్, అహమదాబాద్, మద్రాసు, బొంబాయి, బెంగుళూర్, కాన్పూర్, ఢిల్లీలలో రేషనింగ్ అమలులోకి వస్తుంది. కలకత్తాలో ఇదివరకే రేషనింగ్ ప్రవేశపెట్టారు.

పారిశ్రామికంగా ప్రధాన కేంద్రాలైన జెంషెడ్‌పూర్, రూర్కెలా, రాంచీవంటి చోట్ల కూడా ప్రథమదశలోనే రేషనింగ్ అమలులోకి రావడం సంభవం.

ఈ కార్యక్రమం అమలులో ప్రథమదశలో చేకూరే అనుభవంపై, రేషనింగును తదితర నగరాలకు విస్తరించే విషయం ఆధారపడి ఉంటుంది.

రాబోవు నెలలో అనుసరించవలసిన జాతీయ ఆహారవిధానాన్ని నిర్ణయించిన నేటి సమావేశం, గతనెలలో ఏర్పాటైన ఉన్నతాధికార సంఘం సిఫార్సులను పరిశీలించింది.

ఉన్నతాధికార సంఘం సిఫార్సులను ముఖ్యమంత్రుల సమావేశం స్థూలంగా ఆమోదించింది. అయితే రేషనింగ్‌ను దశలవారీగా ప్రవేశపెట్టే విషయంలో మాత్రం నేటి సమావేశం ముఖ్యమైన మార్పు చేసింది.

ధాన్యసేకరణ విషయంలో రాష్ట్రాలు అనుసరించే విధానం ఒకేవిధంగా ఉండాలని కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

ధాన్యసేకరణపద్ధతిలో వెసులుబాటు వుండాలనీ, రాష్ట్రాలు తాము అనుసరించే విధానాలను నిర్ణయించుకొనే స్వేచ్ఛను కలిగి వుండాలనీ, ఉన్నతాధికారసంఘం సిఫారసు చేసింది. ధాన్యసేకరణపై గుత్తాధిపత్యం ప్రభుత్వంచేతులో ఉంచుకోవాలని ఏ రాష్ట్రమైనా వాంఛిస్తే, ఆ పద్ధతి అనుసరించవచ్చు.

"వీలైనంతవరకు ధాన్యసేకరణ విషయం ఒకేవిధానాన్ని రూపొందించాలని" ప్రధాని శ్రీ శాస్త్రి సూచించినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. "వీలైనంతవరకు ఒకే విధానాన్ని రూపొందించడానికి యత్నిస్తాము." ఈ విషయంపై ప్రతిరాష్ట్రంతోను చర్చించడం జరుగుతుంది.

రేషనింగ్ అమలులో దశలవారీ కార్యక్రమానుసారం 3 లక్షల జనాభాకల నగరాలలో రేషనింగ్ ఎప్పుడు అమలుజరుగుతుందనే విషయంతో తేదీలను తాను చెప్పజాలనని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

చట్టబద్ధమైన రేషనింగ్ అమలుజరుగుతున్నప్పుడు, సరిపడినంతగా నిల్వలను సమకూర్చడమనేది అత్యంత ప్రధానం. అందుచేత రేషనింగ్‌ను ఇతర ప్రాంతాలకు విస్తరింపజేయడం క్రమేణా జరుపవలసి ఉన్నదని అని ఆయన అన్నారు. బియ్యం నిల్వల విషయంలో వాస్తవిక దృక్పథం కలిగి వుండటం అవసరమని ఆయన అన్నారు.

ఉన్నతాధికారసంఘ సిఫార్సులలో ఈ దిగుమతిని ముఖ్యమంత్రుల సమావేశం ఆమోదించింది.

1) బియ్యం, గోధుమల రవాణా విషయంలో ఒక్కొక్క రాష్ట్రాన్ని ఒక్కొక్క మండలంగా పరిగణించే ప్రస్తుతపు ఏర్పాటు కొనసాగుతుంది.

2) వివిధ రాష్ట్రాలలో తరుగు, మిగులు వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయక సంఘం సహాయంతో ప్రణాళికాసంఘం నిర్ణయిస్తుంది. చట్టబద్ధమైన రేషనింగ్‌తో సహా వివిధ అమరికలకు సరిపడినంతగా ధాన్యసేకరణకు రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవాలి. మిగులు రాష్ట్రాలు కేంద్ర నిల్వలకు సరఫరా చేయవలసిన ధాన్యాన్ని కూడా సేకరించాలి.

మిగులు, తరుగు రాష్ట్రాలు వీలైనంత

(మిగతా 5 వ పేజీలో)

4 వ ప్రణాళికపై ముఖ్యమంత్రులతో శ్రీ శాస్త్రి చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : రాబోవు ప్రణాళికను రూపొందించటానికి సంబంధించిన విషయాలపై రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని శ్రీ శాస్త్రి నేటిరాత్రి చర్చించారు.

45 నిముషాలసేపు జరిగిన ఈ సమావేశానికి ప్రణాళికాసంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతాకూడా హాజరైనారు.

ఈనెల 9 వ ప్రణాళికాసంఘం సమావేశమై రాబోవు ప్రణాళిక పరిమితి స్వరూపాలపై తుది నిర్ణయం గైకొనవున్నది. ఆ పంచదార్నిని పురస్కరించుకొని శ్రీ శాస్త్రి నేడీ చర్చలు జరిపారు.

కేంద్రంచే 18 లక్షల టన్నుల బియ్యం సేకరణ

శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6—కేంద్ర ప్రభుత్వం పద్దు కింద ఈ ఏడాది వివిధ రాష్ట్రాలలో 17.5 లక్షలనుంచి 18 లక్షలటన్నుల బియ్యం సేకరించాలని భావిస్తున్నట్లు కేంద్ర ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నే డిక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

గత ఏడాది ముఖ్య మంత్రుల సమావేశంలో 19.5 లక్షల టన్నుల సేకరణ లక్ష్యంగా నిర్ణయించారు.

ఆహారధాన్యాల దొంగరవాణా నిరోధం

ఉత్పత్తిదారులు వినియోగదారుల సహకార సంఘాల ఏర్పాటుకు శ్రీ తెన్నేటి సూచన

హైదరాబాద్, ఆగస్టు 6 : ఆహార సమస్యకు ప్రధాన కారణమైన దొంగ రవాణాను అరికట్టడానికి ప్రతి జిల్లాను 117 ప్రాంతాలుగా విభజించి, ప్రతి ప్రాంతానికి ఉత్పత్తిదారులు,వినియోగదారులతో కూడిన ఒక్కొక్క సహకార సంఘాన్ని ఏర్పాటుచేయాలని, నేడు రాష్ట్ర శాసనసభలో నేషనల్ డెమొక్రాట్ల నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం సూచించారు.

ప్రస్తుత ఆహార క్షామ పరిస్థితిపై కొన్ని సూచనలు చేస్తూ జులై 29 తేదీన శ్రీ వంకా సత్యనారాయణ ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ తెన్నేటి విశ్వనాథం పై అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఉపసభాపతి శ్రీ వాసుదేవాయక్ అధ్యక్షస్థానంలో ఉన్నారు. సభ రేపటికి వాయిదా పడే సమయానికి చర్చ పూర్తికాలేదు.

చర్చ జరుగుతుండగా మధ్యలో ఒక కాంగ్రెసు సభ్యుడు శ్రీ సి. మాధవరెడ్డి మాట్లాడుతూ ఆహార సమస్య గురించి నిన్న రేషనింగ్‌పై జరిగిన చర్చలో సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారని అంటుంటే నేడు తిరిగి చర్చించడం అవసరమని ఒక అభ్యంతరాన్ని లేవదీశారు.

అధ్యక్ష స్థానంలో ఉన్న ఉపసభాపతి ఈ విషయాన్ని సభవారి నిర్ణయానికి వదిలివేయడం మంచిదని అన్నారు. ఉపసభాపతి అభిప్రాయాన్ని వినిపిస్తూ, ఆహార సమస్య తనాదు ప్రజల ప్రధాన సమస్యగా ఉన్నందున సభలో ఎంతసేపయినా చర్చించడంలో అసహజమేమీ లేదు కనుక చర్చ కొనసాగవచ్చునని సభ్యులంతా తమ అభిప్రాయాలను వెల్లడించవచ్చునని న్యాయశాఖామంత్రి సి. వి. నరసింహారావు అన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు తమ ప్రసంగంలో దేశంలో అవుతున్న ఉత్పత్తిగాక కొరత ఆహారాన్ని దిగుమతి కూడా చేసుకోవడం జరుగుతోందని గనుక, ఆహార కొరత అనేదే లేదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పుడున్న లుబ్బాంది సరియైన పంపకం సౌకర్యాలు లేకపోయినందువల్లనేనని ఆయన చెప్పారు.

ఆయన ఇలా అన్నారు : "సక్రమంగా పంపకం జరగాలన్నా, 1946 సంవత్సరంలో మద్రాసులో ప్రవేశపెట్టిన మండలాల పద్ధతిని ప్రవేశపెడితే సాధ్యపడుతుంది. ఈ పద్ధతి ప్రకారం ప్రతి జిల్లాను 117 ప్రాంతాలుగా విభజించి ప్రతిఒక్క ప్రాంతానికి ఉత్పత్తిదారులు వినియోగదారులతో కూడిన ఒక సహకార సంఘాన్ని వేయాలి. ఉత్పత్తి అయిన

(మిగతా 3 వ పేజీలో)

మారకద్రవ్యం కొరతవల్ల రక్షణసన్నాహాలుకుంటుపడవు

జాతీయ రక్షణమండలి సమావేశంలో ప్రధాని శ్రీ శాస్త్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 6 :

"దేశ రక్షణ సన్నాహాలపైన, సంసిద్ధతపైనా దేశం యివాళ చెయ్యగల్గుతున్న విధంగా మారక ద్రవ్యపు యిబ్బందుల ప్రభావం ఎంతమాత్రమూ పడనివ్వబోమని" ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు జాతీయ రక్షణ మండలి సమావేశంలో ప్రకటించారు.

ప్రధాని ఇలా జాతీయ రక్షణమండలి తుదిమాటగా అన్నారు.''

కచ్ ప్రాంతంలోను, కాశ్మీర్‌లోను, యితర ప్రాంతాలలోను ప్రశంసనీయమైన ధైర్య సాహసాలను ప్రదర్శించిన జవాన్‌లకు ఆయన ప్రత్యేక అభినందనలు చెప్పారు. వారు తమమీద దేశానికి నేరుతెచ్చుకున్నారు అన్నారు.

స్పష్టంగా అంతర్జాతీయ పరిస్థితులను పర్యవలోకిస్తూ, శ్రీ శాస్త్రి విలేకరుల సమస్యపరిష్కారానికి చేస్తున్న వేర్వేరు ప్రయత్నాలను పేర్కొన్నారు.



ఎన్. జి. ఓల వేతనసంఘం తాత్కాలిక నివేదికపై శాసనసభలో తర్జన భర్జన

పొరుగు రాష్ట్రాలతో సమంగా కరువుభత్యం సిఫార్సు చేసినమాట సరిగాదని మంత్రి జవాబు: నివేదిక వెల్లడికై సభ్యుల పట్టుదల

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 6:

మద్రాసు, మైసూరు రాష్ట్రాల ప్రభుత్వోద్యోగులతో సమానంగా మన రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికికూడా కరువుభత్యాన్ని హెచ్చించే విషయంలో ఏకసభ్య వేతన నిర్ణాయక సంఘం అందజేసిన తాత్కాలిక నివేదికలోని సిఫారసులన్నింటిని ప్రభుత్వం తప్పనిసరిగా ఆమోదించవలసిన అవసరమేమీ లేదని న్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసనసభలో చెప్పారు.

ముఖ్యమంత్రి తరఫున శ్రీ నరసింహారావు మాట్లాడుతూ నివేదికను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతనే ప్రభుత్వం ఇటీవల తన ఉద్యోగులకు తాత్కాలిక సహాయాన్ని ప్రకటించిందని, ఏకసభ్య వేతన నిర్ణాయక సంఘం నివేదికలోని సిఫారసులను మొత్తంమీద ప్రభుత్వం ఆమోదించినదని తెలిపారు.

శ్రీ శ్యాసుందరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, ఎన్. జి. ఓ.ం ప్రతినిధుల అభీష్టాలకు అనుగుణంగా ప్రభుత్వం ఏకసభ్య వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించినదని, తమ కనీసపు కోర్కెలను తెలియజేస్తూ ఎన్.జి.ఓ.లు ఒక మెమొరాండాన్ని సమర్పించారని చెప్పారు.

ధరలు తగ్గేటట్లు చూడాలని, కరువు భత్యాన్ని, ధరల సూచికతో కలపాలని, తాత్కాలిక సహాయాన్ని హెచ్చించాలని, హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షతన ఒక వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించాలని, ఎన్.జి.ఓ. లు కోరినట్లు ఆయన వివరించారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : ఎన్. జి.ఓ.లు ప్రభుత్వానికి పంపిన విజ్ఞాపన వివరాలను తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

మంత్రి : అది చాలా సుదీర్ఘమైన విజ్ఞాపన పత్రమండి. ఎన్.జి.ఓ.ం కోర్కెలను పరిశీలించడానికి ప్రభుత్వం ఒక వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించాన్నదే దాని సారాంశం.

ఈ దశలో మొత్తం మంది సభ్యులు లేరు, వేతన నిర్ణాయక సంఘం ప్రభుత్వానికి సమర్పించిన తాత్కాలిక నివేదిక ప్రతిని సభవారికి అందజేయాలని మంత్రిని కోరారు. ప్రభుత్వ ప్రతినిధులు ఎన్.జి.ఓ.ల ప్రతినిధులు వేతన నిర్ణాయక సంఘాన్ని కలుసుకొన్నప్పుడు, ప్రభుత్వాధికారులు చేసిన ప్రకటనను ప్రభుత్వం ప్రచురింపవుల్సు, తమకు వార్తలు అందాయని వారు అన్నారు.

మంత్రి : వేతన నిర్ణాయక సంఘం తాత్కాలిక నివేదిక ప్రస్తుతం ఎంతో రహస్యమైన పత్రం. అందుచేత దానిని సభవారికి అందజేయవద్దనా లేదా అన్న విషయాన్ని సరిగా ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని తీసుకోవలసి వుంది.

శ్రీ తెన్నేటి : పొరుగు రాష్ట్రాల ఉద్యోగుల వేతనాలతో సమానంగా ఉండే విధంగా కరువుభత్యాన్ని హెచ్చించే విషయంలో వేతన నిర్ణాయక సంఘం అధ్యక్షుడు, ఎన్.జి.ఓ. ప్రతినిధులు పరస్పరామోదయోగ్యమైన నిర్ణయానికి వచ్చినట్లు ఎన్.జి.ఓ.ల పత్రిక "వైట్‌కాలర్"లో ఒక వ్యాసం ప్రచురింపబడింది.

మంత్రి : అది సరియైనదికాదు. వేతన నిర్ణాయక సంఘం అధ్యక్షునితో ఎన్.జి.ఓ.ల సమావేశములో పరస్పర ఆమోదయోగ్యమైన నిర్ణయమేదీ జరుగలేదు. ఇతర రాష్ట్రాలవారితో సమానంగా కరువు భత్యాన్ని పెంచే విషయములో వేతన నిర్ణాయక సంఘం ఒక నిర్ణయానికి రావడానికి వీలుగా ఎన్.జి.ఓ.లు తగినంత సమాచారాన్ని అందజేయలేదు. తాత్కాలిక నివేదికను సమయం వచ్చినప్పుడు సభవారి ముందుంచగలము.

"వేతన సంఘం తన తాత్కాలిక నివేదికలో చేసిన సిఫారసులను ప్రభుత్వం మొత్తంమీద ఆమోదించింది.

శ్రీ పిల్లలమర్రి : తాత్కాలిక నివేదికలో దాచవలసిన విషయాలు ఏవీలేవు. మరి దానిని సభవారికి అందజేయడానికి ప్రభుత్వం ఎందుచేత వెనుకాడుతున్నది?

మంత్రి : దానిని సభకు సమర్పించాలన్న నిర్ణయాన్ని తీసుకొనడం జరుగలేదు.

శ్రీ పిల్లలమర్రి : హైదరాబాద్ నగరం స్థాయిని 'ఎ' తరగతికి పెంచడానికి అన్ని ఎ తరగతి నగరాలలోను అమలులో ఉన్న కరువుభత్యం నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు కరువుభత్యాన్ని హెచ్చించడానికి తగిన చర్యలను తీసుకోవాలని తాత్కాలిక నివేదికలో సూచించబడినదా?

మంత్రి : తాత్కాలిక నివేదిక రహస్యమైనది గనుక లంచంలో ఏయే సిఫారసులు ఉన్నాయో నేను చెప్పజాలను.

శ్రీ పిల్లలమర్రి : తాత్కాలిక నివేదికలోని అంశాలను వెల్లడించజాలనని మంత్రి చెప్పడం సమంజసమేనా? అలాంటి సమాధానాలు వాంఛనీయమూ కాదు. కనీసం ఆ నివేదిక రహస్య పత్రమైనదా.

మంత్రి : వేతన నిర్ణాయక సంఘం తాత్కా

(మిగతా 6 వ పేజీలో)

స్యూయార్క్ ప్రత్తిమార్కెట్

స్యూయార్క్, ఆగస్టు 6

ప్రారంభం ధర	29.40
ముగింపు ధర	29.55

ఘనా విదేశాంగమంత్రి న్యూయార్క్ రాక

న్యూయార్క్, ఆగస్టు 6 : వియత్నాం సమస్యపై ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రూమానుంచి అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు ప్రత్యేక సందేశాన్ని అందజేసే నిమిత్తం ఘనా విదేశాంగమంత్రి అలెక్స్ క్వెవ్‌సాకీ నేడిక్కడికి వచ్చారు.

ప్రభుత్వ సంస్థల అధ్యక్షుల ప్రవర్తన నియమావళి

సవరించే విషయం పరిశీలించ గలమని న్యాయశాఖ మంత్రి ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్ ఆగస్టు 6

ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ, విద్యుచ్ఛక్తి సంస్థ, ఖాదీ గ్రామోద్యోగ సంస్థల అధ్యక్షుల ప్రవర్తన నియమావళిని సవరించే విషయం ప్రభుత్వ పరిశీలనలో గలదని న్యాయశాఖమంత్రి శ్రీ పి వి. నరసింహారావు నేడు శాసన సభలో తెలియజేశారు.

అయితే వీరి ప్రవర్తనా నియమావళి ప్రభుత్వోద్యోగుల నియమావళి మాదిరిగా ఏర్పాటు చేయటం కుదరదని ఆయన అన్నారు.

అంతకు ముందు శ్రీ విశ్వేశ్వరరావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, రాష్ట్రంలో నిర్వహించ బడిన రాజకీయ పాటశాలల్లో నేటిలోనూ పాల్గొనటానికి ప్రభుత్వోద్యోగుల కెవరికీ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ పాటశాలల్లో పాల్గొనటానికి ఏ ప్రభుత్వోద్యోగీ దరఖాస్తు పెట్టుకొనలేదనీ, అందుచేత అనుమతి ఇచ్చే ప్రశ్నే లేదనీ మంత్రి అన్నారు.

పదవులలో ఉన్నంతకాలం ప్రభుత్వోద్యోగులుగా పరిగణింప బడుతున్న రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు, విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షులకు రాజకీయ పాటశాలల్లో పాల్గొనేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందా అని శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నించారు.

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నియమావళి వీరికి వర్తించదు కాబట్టి తీరిక సమయాలలో వీరు తమ విష్టమయిన కార్యక్రమాలలో పాల్గొన వచ్చునని మంత్రి సమాధానం చెప్పారు.

రాజకీయాలే వారి అభిమాన విషయాలని సభాపతి వ్యాఖ్యానించారు.

అదనపు బలాలకై హనోయ్‌కి వీట్ కాంగ్ విజ్ఞప్తి

టోక్యో, ఆగస్టు 6 : అదనపు సైనిక బలాలకై దక్షిణ వియత్నాంలోని వీట్ కాంగ్ గెరిల్లాలు తోలి పారి బాహాటంగా ఉత్తర వియత్నాంకు విజ్ఞప్తి చేశారు.

—:o:—

ఇండోనీషియాలో రాకెట్ ప్రయోగాలు

కాన్‌బెర్రా, ఆగస్టు 6 : రష్యాసుంచి ఇటీవల పొందిన రాకెట్లు ఇండోనీషియా విజయవంతంగా పరీక్షించింది. ఈ రాకెట్లను విదేశాలనుంచి భూమిపైనల లక్ష్యాలపైకి ప్రయోగించవచ్చు.

వియత్నాం సమస్యా పరిష్కారం

విబంధ రాజ్యాలతో కలిసి ఆలోచించాలి

ఉగాండా భారత్‌ల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6:

ఇటీవల ఢిల్లీలో ఉగాండా, భారత ప్రధాన మంత్రులమధ్య జరిగిన చర్చలలో వారిరువురు "వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని రూపొందించేటందుకు యితర విబంధ రాజ్యాలతో కలిసి సంప్రదించి కృషి చేయాలనే విషయాన్ని అంగీకరించారు.

ఈ విషయం, డాక్టర్ మిల్టన్ ఒబోటే 5 రోజుల పర్యటన పూర్తి అయిన తర్వాత వెలువడిన సంయుక్త ప్రకటనలో పేర్కొనబడ్డది.

ఈ ప్రకటనను వివరిస్తూ అధికార ప్రతినిధి విలేకర్లతో ఇలా అన్నారు. "అంటే మనం ఇతర విబంధ రాజ్యాల సహాయ సహకారాలను ఈ సమస్య పరిష్కార విషయంలో కోరవల్సి వుంటుంది."

ఈ ప్రకటన ద్వారాఇంకా "ఇరు దేశాల ప్రధాన మంత్రులు త్వరలోనే వియత్నాంపై జెనీవా తరహా సమావేశం జరగాలనే అభిప్రాయాన్ని కలిగివున్నారన్నది స్పష్టమవుతున్నది.

వియత్నాంలో యుద్ధపర్యవసానాలు, బాంబుల దాడులతోనూ నిరవధికంగా పరిణమించి ఉండటం [illegible] గందని కూడా శాస్త్రి, ఒబోటేలు భావిస్తున్నారు.

ఇరువర్గాలు, అణ్వస్త్ర పాటవ పరీక్షలను—అన్నిరకాలైనవాటిని భూగర్భ పరిశోధనలతోసహా—చేయరాదని ఖండించాయి.

ప్రపంచశాంతి భద్రతలదృష్ట్యా ఆసియా, ఆఫ్రికా దేశాలను అణ్వస్త్రరహిత ప్రాంతాలుగా వుంచాలని ఆ ప్రకటన కోరుతున్నది.

"ప్రాదేశిక సమగ్రతను, నిర్వచింపబడిన సరిహద్దుల సమగ్రతను గుర్తించడం, గౌరవించడం, ఉల్లంఘించకపోవడం చేయాలి."

సరిహద్దు వివాదాల్లో బలప్రయోగాన్ని భారత్, ఉగాండాలు నిరోధిస్తాయి.

"సంప్రదింపులద్వారా శాంతియుత పరిష్కారాలను సాధించాలి. వివాదాలను పరిష్కరించాలి" అని ఆ సంయుక్త ప్రకటన విజ్ఞప్తి చేసింది.

మహేశ్వరంలో పోలీస్ కాల్పులు

మొత్తం నలుగురికి గాయాలు: గ్రామ కక్షల పర్యవసానం

హైదరాబాద్, ఆగస్టు 6—వరంగల్ జిల్లా మహేశ్వరం గ్రామంలో విప్ప బంధోబస్తులో వున్న లఘుదుగురు పోలీసు బృందాన్ని 400 మంది [illegible] ఎదుర్కొనడ్డ, పోలీసులు [illegible] కాల్పులు [illegible] వ్యక్తి [illegible] ద్వారా తెలుస్తు [illegible] గాయపడ్డారు.

ఈ గుంపు పోలీసులనుంచి మూడు రైఫిల్స్ ఎత్తుకు పోయినట్లు తెలుస్తున్నదనీ వాటిజాడ ఇంకా తెలియలేదు.

వర్గాలుగా విడిపోయిన ఈ గ్రామంలో ఒక వర్గానికి చెందిన భూమిని కబ్జాచేయడానికి పోలీసు బృందం ఆ గ్రామంలో వున్నట్లు ఈ సమాచారం ద్వారా తెలుస్తున్నది. విప్ప రెండవ వర్గానికి చెందిన 400 మంది పోలీసులను చుట్టి దుర్మార్గం జరిపారు. పోలీసులు అప్పుడు కాల్పులు జరుపగా ఒక వ్యక్తి గాయపడ్డాడు గుంపు పోలీసులనుంచి మూడు రైఫిళ్లు లాక్కుపోయి ప్రత్యర్థి వర్గానికి చెందిన రెండు గృహాలపై దాడి జరిపారు.

తీవ్రంగా గాయపడిన పోలీసును వరంగల్ జిల్లాసుపత్రిలో చికిత్సార్థం ఎం.జి.ఎం.ఆస్పత్రిలో చేర్చారు. తుపాకీ గుండ్లకు గురియైన ఒక వ్యక్తిని, గాయపడిన మరో ఇద్దరు పోలీసులను సరస్వతీపేట ఆస్పత్రిలో చేర్చారు.

పోలీసు కాల్పులపై దర్యాప్తుచేయవలసిందిగా జిల్లా మేజిస్ట్రేటును ఆదేశించారు. పోలీసు సూపరింటెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆ గ్రామానికి వెళ్లినట్లు ఆ సమాచారంలో వివరించారు.

—:o:—

జనరల్ కరియప్పపై శాసనసభలో హక్కుల తీర్మానం

హైదరాబాదు, ఆగస్టు6: జనరల్ కె ఎం. కరియప్పకు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ముఖ్య సంపాదకులకు (ఎడిటర్ ఇన్ చీఫ్), ప్రచురణకర్తకు వ్యతిరేకంగా జనరల్ కరియప్ప ఒక్కరినీద నే మరొకటి, రెండు హక్కుల తీర్మానాలు తమకు అందినవని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి నేడు శాసనసభలో తెలిపారు.

జనరల్ కరియప్ప ఆగస్టు 1 వ తేదీ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రచురించబడ్డ ప్రాంతీయేతర ఈ రెండు అభ్యంతరాలు వచ్చాయి.

మొదట తీర్మానాన్ని శ్రీయులు ఎ.రామచంద్రారెడ్డి, కె. గోవిందరావు (ఉమ్మడి సభ్యులు) తీసుకువచ్చారు.

ఈ తీర్మానాన్ని సభాపతి శ్రీ వి. వి. మధ్యాహ్న సభవారికి పంపి వివరించారు. పార్టీ, రాష్ట్ర స్థాయిలలోని నాయకులు పార్లమెంటులో రాజకీయాలు జరిపేటప్పుడు ఒకరు నింబులు మోపుకొనటంలోనూ, జుట్టుకు జుట్టాలు వంటి వాటిలోనూ మునిగి తరచు [illegible] అలాంటి

(మిగతా 5 వ పేజీలో)

టి. టి. దేవస్థానములు
తిరుపతి
కావలెను

తిరుపతియందలి శ్రీ వెంకటేశ్వర సంగీత మరియు నృత్యకళాశాలయందు ప్రిన్సిపాల్‌గాను, గాత్ర సంగీత ప్రొఫెసర్‌గాను నియమింపబడు నర్హత గల్గినవారిండి ఈ క్రింది పంథా ప్రకారమునే దరఖాస్తులు కోరబడుచున్నవి. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు, తమ స్వంత ఖర్చులతో నిర్ణీత వేళకు, స్థలమునకు హాజరు కావలెను.

(1) ప్రిన్సిపాల్ ఉద్యోగమునకు అర్హతలు:

సంగీతమునందు ఎం.ఏ.డిగ్రీ లేక దానికిసమాన అర్హత లేక అందు లనమాన ప్రజ్ఞ. లేక సంగీత పండితులుగా ఉంటూ పరిపాలనానుభవము గల వారికి ప్రాధాన్యత చూపబడును.

జీతము స్కేలు రు. 600—40—800 మరియు రూల్సు ప్రకారం మామూలు అలవెన్సులు.

(2) గాత్ర సంగీతమునందు ప్రొఫెసర్

సంగీతమునందు ఎం.ఏ. డిగ్రీ లేక ఎం. (మ్యూజిక్) లో గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి పొంది, డిగ్రీ తరగతులకు 5 సిండ్లు బోధించిన అనుభవము ఉండవలెను. లేక కర్ణాటక సంగీతమునందు మంచి పాండిత్యము గల సంగీత విద్వాన్‌గా ఉంటూ, మంచి ప్రఖ్యాతి, బోధనానుభవము గలిగి యుండవలెను.

జీతము స్కేలు : రు. 300—25—600 మరియు రూల్సు ప్రకారము మామూలు అలవెన్సులు.

ఇప్పటికే ఉద్యోగములోనుండువారు సరియైన మార్గములో తమ దరఖాస్తులు పంపవలెను.

తిరుపతి, 31.7.65. } బి. నరసింగి రాావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఏజంట్లు కావలెను

సూరత డిజైనులతో 1966 వ సంవత్సరము అందమైన క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజెంట్లు కావలెను. మంచి కమీషను. మొదటిసారిగా ఆంధ్ర ప్రదేశ్‌లో తయారు చేయబడుచున్నవి.

వివరములకు : శ్రీ వెంకటేశ్వర ఆర్టు క్యాలెండర్సు, మెయిన్‌రోడ్డు, చీరాల.

కావలెను

నెలకు 120 రు. నుండి 160 రు. వరకు జీతములుగల లిసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్లుగను P.U.C; S.S.L.C; H.S.C.or S.S.C; పరీక్షలయిన లేక అప్పనివిద్యార్థులనుండి క్షణకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అప్లికేషన్ ఫారానికి ప్రాస్పెక్టస్‌కు రు. 1—50 ఎం. ఒ. చేయవలెను. శిక్షణ కాలవ్యవధి 60 పనిదినములు. ఇంతవరకు దరఖాస్తులు పెట్టించుకొన్నవారు 65 ఆగస్టు మూడవ వారంలో చేరవచ్చును.

Manager, Telegraph Training Centre, Bellary. (Regd. by the Delhi Commercial University)

WANTED FOR TRAINING

Rly-Telegraph Signallers, Telegraphists గా శిక్షణయందుటకు మెట్రిక్యులేషన్ లేక సమానపరీక్షలో ఉత్తీర్ణులై 24 సం. లోపుగల అభ్యర్థులు మాత్రమే ఒకరూపాయి Postal order or Money order పంపుచూ Application form prospectous కు వ్రాయవలెను. Sheduled casts & tribes కు చిత్రముగ Training ఇవ్వబడును. Principal.

TELEGRAPH TRAINING COLLEGE (Reegd. by Coml. University Delhi) BHIMAVARAM, (W. G. Dt.)

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల నియామక పద్ధతే సబబు

శాసన సభలో మంత్రి సమర్థన

హైదరాబాద్, ఆగస్టు 5 : విశ్వవిద్యాలయ చట్ట సవరణబిల్లులపై చర్చకు సమాధానమిస్తూ, మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులను గవర్నర్ నియమించే పద్ధతిని పూర్తిగా సమర్థించారు. ఇంతకు ముందు ఉపాధ్యక్షులను ముగ్గురు సభ్యులు గల పానెల్ నుంచి ఎన్నుకొనేవారు. ఈ ఎన్నిక పద్ధతి సరిగా లేదని ఆయన అన్నారు. ఉపాధ్యక్షుల నియామకంలో రాజకీయాలు ఒత్తిడి ఉంటుందని భావించ వలదని ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

విశ్వ విద్యాలయ పరిపాలనా వ్యవస్థలో గవర్నర్ కూడా భాగస్తులేనని, అందుచేత ఆయన చేసిన నియామకం మంత్రివర్గం చేసిన నియామకంతో సమానం కాదని ఆయన చెప్పారు. ఈ సవరణవల్ల విశ్వవిద్యాలయ పరిపాలనా వ్యవస్థలో మార్పురాదని ఆయన స్పష్టం చేశారు.

"నామినేషన్ పద్ధతి పరిపాలనా సౌలభ్యం కోసమే ఏర్పాటు బడుతున్నది" అని మంత్రి చెప్పారు. ప్రస్తుతం ఉన్న విశ్వవిద్యాలయాల చట్టాలను మార్చుచేసి తీరాలి గాని, దురూహలో గాని ప్రభుత్వం సవరణలు తీసుకు రావటం లేదన్నారు. గత అక్టోబర్ మాసంలో ముఖ్యమంత్రి, విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులతోనూ, విద్యావేత్తలతోనూ జరిపిన సమావేశంలో కొన్ని ప్రతిపాదనలపై హెచ్చు అంగీకారం కుదిరినదనీ, వాటిని సవరణ బిల్లులో పొందు పరచటం జరిగిందనీ ఆయన వివరించారు.

సవరణబిల్లుల వల్ల, ఉపాధ్యక్షులుగా సమర్థుడైన వ్యక్తిని ఎన్నుకునేందుకు గవర్నర్‌కు అత్యధిక అవకాశం లభించగలదని మంత్రి చెప్పారు. ప్రస్తుతం చాలా భారతీయ విశ్వవిద్యాలయాల్లో ఉపాధ్యక్షుల నియామకం, ఛాన్సిలర్ల ద్వారానే జరుగుతున్నదన్నారు. ఉపాధ్యక్షులుగా రాజకీయ వేత్తలను నియమించరాదనే అభిప్రాయానికి అయన తమ వ్యతిరేకతను ప్రకటించారు. "రాజకీయాలను, రాజకీయ వేత్తలను మనము వదిలించుకోలేము." అన్నారాయన.

విశ్వవిద్యాలయాల ఆడిట్ నివేదికలు, తదితర వ్యవహారాలు శాసన సభ్యులు చర్చించాలన్న సూచనకు తాము వ్యతిరేకులం కానీ, అలాగే విశ్వవిద్యాలయాలను 'శేషం కాల్చి లేషన్లుగా చేయకూడదన్న అభిప్రాయంతో తాము ఏకీభవిస్తామనీ ఆయన అన్నారు.

ఉపాధ్యక్షులను తీసివేసేటప్పుడు, వారి గౌరవ ప్రతిష్ఠలను గురించి జాయింట్ సెలక్టు కమిటీ చర్చించ గలదని, ఆయన హామీ యిచ్చారు. ఉపాధ్యక్షులకు పదవీకాలం 3 సంవత్సరాలుగా, రెండు దఫాలుగా ఉండటం (మొత్తం ఆరు సంవత్సరాలు) చాలనీ, ఉపాధ్యక్షులుగా ఉన్న వ్యక్తి బాగా ఉపయోగకరంగా ఉన్నట్లు కనిపిస్తే, ఆయన ప్రతిభను, సామర్థ్యాన్ని వృధా కానివ్వమన్నారు. రాష్ట్రంలో మూడు విశ్వ విద్యాలయాలున్నవనీ, వానికి మరొక విశ్వవిద్యాలయానికి నియమించటం సాధ్యమనీ ఆయన చెప్పారు.

ఉపాధ్యక్షులకు ఉండవలసిన అర్హతలను గురించి నిర్ణయించి చెప్పటం అసాధ్యమని మంత్రి స్పష్టంగా చెప్పారు. నియామకం సమస్య నియమించే వారికి వదలి పెట్టాలన్నారు.

విద్య శాఖ డైరెక్టరు, కార్యదర్శి స్వయంగా సెనెట్ సమావేశాలకు హాజరు కావాలనటం అతి "న్యాయదృష్టి"తో మాట్లాడటం అవుతుందని ఆయన చెప్పారు. తమ తరపున పరాకర్షని పంపే అవకాశం వారికివ్వాలన్నారు.

ప్రజా ప్రతినిధులైన శాసన సభ్యులకు, విశ్వవిద్యాలయాల సిండికేట్లలో ప్రాతినిధ్యం యివ్వాలన్న అభిప్రాయంలో అయన ఏకీభవించారు. ఆ తర్వాత బిల్లులలోని వివిధ అధికరణాలను ప్రస్తావించి, తమ అభిప్రాయాలను వివరించారు.

అంతకు ముందు, చర్చలో పాల్గొన్న డాక్టర్ కాసరాజు సవరణలను వ్యతిరేకించారు. సెనెట్ ఉపాధ్యక్షులను ఎన్నుకునే పద్ధతే మంచిదని ఆయన అన్నారు. పరోక్ష ఎన్నిక జరపటం సాధ్యం కాకపోతే, మద్రాసులో జరిగినట్లు సెనెట్ దాఖలు చేసిన జాబితా నుంచి ఎన్నిక చేయటం గురించి పరిశీలించాలన్నారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి జాబితా నుంచి ఎన్నిక చేసే పద్ధతిని సమర్థించారు.

సవరణలన్నీ కోఠారీ సంఘం నివేదికకు వ్యతిరేకంగా ఉన్నాయని వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షులు శ్రీ గోవింద రాజులు నాయుడు అన్నారు. ఆ నివేదిక ప్రకారం, దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు ఒకే విధమైన చట్టాలు ఉండటం సాధ్యం కాదన్నారు. విశ్వ విద్యాలయాల చట్టాలు కొన్ని సంప్రదాయాలు, స్థానిక పరిస్థితులు అధారంగా ఏర్పడినవన్నారు. ఉపాధ్యక్షుల నియామక అధికారం కార్య నిర్వహణాధికారి చేతుల్లో ఉండరాదన్నారు.

శాసన సభ్యులకు విశ్వవిద్యాలయాల యొక్క వివిధ ఉప సంస్థలలో ప్రాతినిధ్యం యివ్వరాదనీ, వారి సేవలను ఇతర ముఖ్య కార్యాలలో వినియోగించుకోవాలనీ ఆయన చెప్పారు. విశ్వవిద్యాలయాల వ్యవహారాల్లో వారు జోక్యం చేసుకొనటం వల్ల చిక్కులు ఏర్పడ గలవన్నారు. విద్యా విషయకమైన నిర్ణయాలు చేసే టప్పుడు వారు ఆ ఉప సంస్థలలో ఉండరాదన్నారు.

సెనెట్ సమావేశాలకు, ఉపాధ్యక్షులు కాక సభ్యుల నుంచి ఎన్నుకొనబడిన వ్యక్తి అధ్యక్షత వహించాలని శ్రీ ఎ. సీతారామ రెడ్డి అన్నారు. లీవ్ జస్టిస్, సెనెట్ సమర్థులుగా నిర్ణయించిన సభ్యులు, గవర్నర్ నియమించిన వ్యక్తితో కూడిన ఒక సంఘానికి. ఉపాధ్యక్షుని తొలగించే అధికారం ఇవ్వాలన్నారు.

ఉపాధ్యక్షులుగా సమర్థులైన వారిని నియమించటాన్ని శ్రీ పి. నరసింగరావు సమర్థించారు. వారిని నియమించాలా, ఎన్నిక చేయాలా అనే సమస్య అనవసరమన్నారు. సవరణ బిల్లులను ఆయన బలపరిచారు.

శ్రీ వై. రంగారెడ్డి ఉపాధ్యక్షులను ఎన్నిక చేసే పద్ధతిని సమర్థించారు.

శ్రీ అజాముద్దీన్ బిల్లులను సమర్థించారు. సిండికేట్‌లో శాసన సభ్యులకు ప్రాతినిధ్యం ఉండాలన్నారు.

విశ్వ విద్యాలయాల మీద ప్రభుత్వం అదుపు ఉండాలనీ, అయితే వాటిని ప్రభుత్వశాఖల స్థాయికి దిగ జార్చరాదనీ శ్రీ ఎమ్. శివ రామకృష్ణయ్య అన్నారు. ఉపాధ్యక్షుని ఎన్నిక జరగక పోతే, ఆయన సెనెట్ గౌరవాన్ని పొంద జాలరన్నారు.

సవరణ బిల్లుల పట్ల శ్రీ వి. పి. రాఘవాచారి హర్షం వెలిబుచ్చారు. ఐతే, ఉపాధ్యక్షుల ఎన్నిక పద్ధతికి అవకాశం కల్పిస్తే బావుండేదన్నారు. సెనెట్ సమావేశాలకు ఉపాధ్యక్షుడు అధ్యక్షత వహించే పద్ధతిని ఆయన వ్యతిరేకించారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి, నిజమైన కృషి చేసే శాసన సభ్యులకు ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు.

ఉపాధ్యక్షుల తొలగింపు ట్రిబ్యునల్ ద్వారా జరగాలని ఆయన సూచించారు. విశ్వవిద్యాలయాల వ్యవహారాల గురించి చర్చించే అవకాశం శాసన సభ్యులకుండాలన్నారు.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఆగస్టు 6 : కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	73—83
2. పసిడి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	66—69
4. ఎసుపు	118—130
5. కందులు	84—94
6. ఎర్రకందులు (చిన్నవి	76—80
7. పెసలు	84—87
8. మినుములు	64—72
9. లంకలు	
10. శనగలు	126—135
11. ఉలవలు	63-64
12. బెల్లము	36-60
13. మిర్చి	160-227
14. చింతపండు	160 223
15. ఉల్లిగడ్డ	16—19
16. గోధుమలు	118—125
17. ఎర్ర గోధుమలు	90—95
18. మక్క గోధుమలు	103—110
19. కుసుమలు	80—84
20. నువ్వులు	140—180
21. ఇలాతి పలుకు చిన్నది.	118—121
22. ఇలాతిపలుకు పెద్దది	160—165
23. ఆముదాలు	87—88
24. పత్తి గింజలు	57—58
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	125-127
27. చిన్న కంది పప్పు	112-114
28. మినప్పప్పు	94—97
29. పెసరపప్పు	120-123
30. శనగపప్పు	122—123
31. సీతిశనగపప్పు	
32. లంకపప్పు	
33. ధనియాలు	200 205
34. ఇలాతికాయ	

వెండి మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 6: నముదాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్. హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 290—00
2. వెండి 10 గ్రాములు	రు. 3.03

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఆగస్టు 6

వెండి కిలోగ్రాం	రు. 306—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—10

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములు రెసీ	రు. 272—00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు

సుపీరియర్ కోడై పటాటి	రు. 112-00

ఆముదం

100 కిలోగ్రాములు

తిరువతూరు	రు. 218—00

కొబ్బరినూనె

క్లీన్ ఎం. ఎస్.	రు. 80—00
అలోన్	రు. 79—00
రాజా	రు. 79—00

వేరుశెనగపిండి

72 కిలో బస్తా	రు. 36—00

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7. ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30: సా॥ 6; రా॥ 9.]

ఆదివారం: ఆగస్టు 8:

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 సుప్రభాతం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంకీర్తనం 7.30 అమరవాణి 7.45 భజన్ 8.15 లలితసంగీతం 9.00 బచ్చోంకేలియే 10.00 సర్గం.

మ. 12.30 చిత్రజగత్ 1.00 రంగవల్లి "మణిమంజరి" 2.00 ప్రాదేశిక సంగీత్ 2.20 బాలవినోదం 3.00 నాటిక.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 బి వెలె 7.15 బి వెలె 8.15 బి వెలె 8.45 కాశ్మీర్ చరిత్ర 9.30 ప్రసంగం 9.40 ప్రోలం ఉత్తరాలు 9.45 రూపకం 10.15 భజన్ 10.35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

కడప (265.5 మీ)

విశాఖపట్నం (322.6 మీ)

సా. 6.00 నుండి రా. 9.30 వరకు.

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వెలె 8.00 ఎ వెలె 8.30 మూలతీ పద్మనాభరావు.

మ. 12.30 ఎ వెలె 2.10 గానమధ 2.20 ఎ వెలె.

సా. 6.00 ఎ వెలె 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.30 వాద్యగోష్ఠి 8.15 చిత్రసీమ 8.45 ఎ వెలె 9.30 వియోగి 10.35 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 శుభోదయం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి, ముక్తావళి 7.15 సంగీత జ్ఞాన 7.30 అమరవాణి 7.45 సుబద్ధ సంగీత్ 8.15 ప్రాంజలి 8.30 పాల వెల్లి.

మ. 12.30 బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి 1.00 రంగవల్లి 3.00 డా. ఫాస్టర్ నాటిక.

సా. 6.00 స్థానిక ప్రకటనలు 6.15 ప్రస్తుతాంశం 6.20 గ్రామస్థుల కార్యక్రమము 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7.30 ఫిల్మ్ సంగీతం 9.30 లయవిన్యాసం 9.45 లలితసంగీతం 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

(416.7 మీ)

ఉ. 6.45 మంగళగానం 6.55 అరుణోదయం 7.15 త. వా. 7.30 చిత్రగానం 8.00 మధురగీతం.

మ. 12.30 కీర్తనమాల 1.00 హిందూస్థానీ సంగీతం 1.30 గానమంజరి 1.50 గీతమంజరి 2.00 ఆ. వా. 2.10 మెల్లిశ్రీ 2.25 సి. గిరిజ 3.00 రెండు నాటికలు.

సా. 5.30 టి. కె. రామస్వామి 6.05 ప్రాంతీయసెయిదిగల్ 6.20 గ్రామస్థులకు 7.15 త. వా. 7.30 వీణ 8.00 టి. కె. రామస్వామి 9.00 మీనామణి 9.30 రాగ విశక్కం 9.45 మెల్లిశ్రీ మెట్టుగల్ 10.35 ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

(211.3 మీ)

ఉ. 6.45 ఎ వెలె 7.15 సంగీతమంజరి 7.30 సి. గిరిజ 8.15 ఎ వెలె.

మ. 10.45 ఆటవిడుపు 1.00 వాద్యగోష్ఠి 1.40 గీతమంజరి 2.00 మధురగీతం 2.10 పల్లంకు.

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వెలె 6.20 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6.35 మీనామణి 7.15 క్లారినెట్ 7.45 కచ్చేరి 8.00 ఎ వెలె 8.30 వీణ 9.30 పాశ్చాత్య సంగీతం 10.35 పాశ్చాత్యసంగీతం 10.45 ప్రసార సమాప్తి.

క్రీడారంగం

నాటింగ్‌హాం టెస్టులో పోలాక్ బ్యాటింగ్ ప్రతిభ

దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ 269 పరుగులకు పూర్తి

నాటింగ్‌హామ్, ఆగస్టు 6 : ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా జట్లమధ్య రెండవ క్రికెట్ టెస్టు నిన్న ఇక్కడ ప్రారంభమైంది.

దక్షిణాఫ్రికా జట్టు టాస్‌ను గెలుచుకుని బ్యాటింగ్‌ను ప్రారంభించి మొదటి ఇన్నింగ్స్‌లో 269 పరుగులకే ఆలుఔట్ అయింది.

ఆ తర్వాత ఇంగ్లాండ్‌జట్టు బ్యాటింగ్ ప్రారంభించి నిన్న ఆట ముగిసే సమయానికి రెండు వికెట్లు నష్టానికి 16 పరుగులను తీసినది.

దక్షిణాఫ్రికా జట్టులో ఎడ్జ్‌బాస్టన్, మైఖేల్‌లాన్స్‌లు మొదటగా బ్యాట్ చేశారు. అయితే ఇంగ్లాండ్‌జట్టులోని కార్ట్‌రైట్ బవులింగ్‌లో ఆ ఇద్దరూ అవుటయ్యారు. ఆట ప్రారంభమైన మొదటి 30 నిముషాలలో దక్షిణాఫ్రికాకు పది పరుగులు మాత్రమే లభించాయి. ఎడ్జ్‌బాస్టన్ తర్వాత వచ్చిన లిండ్సే ఒక్క పరుగు కూడా చేయకుండానే అవుటయ్యాడు.

పోలాక్ రంగంలోనికి వచ్చిన తర్వాత దక్షిణాఫ్రికా స్కోరు వేగంగా పెరిగిపోయింది. పోలాక్ ఒక్కడే 21 ఫోర్‌లతో మొత్తము 125 పరుగులను సాధించాడు. ఆ తర్వాత కార్ట్‌రైట్ బవులింగులో కవుడ్రేచేలిలో పోలాక్ అవుటయ్యాడు.

పోలాక్ అవుటయ్యే సమయానికి దక్షిణాఫ్రికాకు ఆరువికెట్లు నష్టానికి 178 పరుగులు వచ్చాయి.

స్కోరు వివరాలు : దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్—బార్లో—19, హెచ్.ఆర్. లాన్స్7, డి. లిండ్సే ఆర్.జి. పోలాక్ — 125 కె.సి.బ్లాండ్—1, ఎ.జి.చెర్—12, పి. వాన్ డెర్‌మెర్వ్—38, ఆర్. డంబ్రిల్—30, జి.బాటెన్—10, పి.ఎం. పోలాక్—15, ఎ.హెచ్. మెకిన్ (నాటవుట్)—8, ఆదనపు పరుగులు—4. మొత్తం—269.

ఇంగ్లండు మొదటి ఇన్నింగ్స్: జి. బాయ్‌కాట్—0, ఆర్. డబ్ల్యు. బార్బర్(బ్యాటింగ్) 8, కె. ఎస్.బారింగ్టన్—1, ఎస్.జి. టిట్మస్ (బ్యాటింగ్)—4, ఆదనపు పరుగులు—3. మొత్తం రెండు వికెట్లకు 16 పరుగులు.

హైదరాబాద్‌లో జూడో ఛాంపియన్‌షిప్ పోటీలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6 (నాఫెన్) : ప్రథమ జాతీయ జూడో ఛాంపియన్ షిప్ పోటీలు డిసెంబరు మూడవ వారములో హైదరాబాద్‌లో జరుగనున్నాయి. ఇందులో సీనియర్లకు, జూనియర్లకు వేర్వేరు పోటీలు ఉంటాయి.

జపాన్‌దేశపు జాతీయ క్రీడ అయినటువంటి జూడో ఆటను ప్రస్తుతం భారత జూడో సమాఖ్యవారు దేశంలోని వివిధ ప్రాంతాలలో బహుళ ప్రచారానికి తెస్తున్నారు. ఈ సమాఖ్య గత ఏప్రిల్‌లో ఏర్పాటయింది. దీనికి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, పశ్చిమ బెంగాలు, వెస్టిండీస్, మధ్యప్రదేశ్‌లలో అనుబంధ సంస్థలు ఏర్పడినాయి.

ఆసియా, అంతర్జాతీయ జూడో సమాఖ్యలకు, భారత జూడో సమాఖ్య త్వరలోనే అనుబంధమైనది.

లక్నోలో 14వ నేషనల్ 18వ లేపేరకు రియోడిజెనైరో (బ్రెజిల్)లో ఒలంపిక్ అర్హత ప్రపంచ జూడో ఛాంపియన్ షిప్ పోటీలో భారత సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సూర్జిత్‌సింగ్‌మజీఠియా కాని, వాల్తేరు డ్యాక్టర్ వి.ఎ. పిసోల్కర్‌గాని పాల్గొనబోవు నని తెలుస్తున్నది.

డిఐజీల్స్‌లో జైదీప్ జంట ఓటమి

హాంబర్గ్, ఆగస్టు 6 : జర్మన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీల పురుషుల డబుల్స్ క్వార్టర్స్ ఫైనల్స్‌లో బ్రెజిలియన్ జంట కోవ్, మాండరినోలు కలసి జైదీప్ ముఖర్జీ (భారత్), నీల్‌ఫ్రెజర్ (ఆస్ట్రేలియా)లను 6—4, 3—6, 6—4. 6—4 గేములలో ఓడించారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు
టెండరు నోటీసు (లమ్‌సమ్ కాంట్రాక్టు)

1. ఈ క్రింద పనులకు రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండివేర్పరు సీలువేయబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజినీర్, టి. ఎల్. సి సర్కిల్, 2/440 సుబేదారి, హనుమకొండ పోస్టు, వరంగల్ జిల్లా వారిచే 25—8—65 తేది మధ్యాహ్నం 12—00 గం.ల వరకు ఈ క్రింది పనులకు పాల్గొనదలచినవారి చేరవట్లుగ కోరబడి అదే రోజున మధ్యాహ్నం 3—00 గం.లకు పోటీదారైన టెండరు దారుల సమక్షమున టెండర్లు చెరువబడును. టెండరు కవర్లపై పనిపేరు, టెండరు వివరములు వివరముగాను స్పష్టముగాను వ్రాయవలెను.

వ. నెం.	పని పేరు	పని సమారు విలువ	ఎర్నెస్ట్ మనీ	టెండరు ఫారం ఖరీదు
		రు.	రు.	రు. పై.
1.	వరంగల్ సబ్ స్టేషన్ వద్ద నివాస భవనములు నిర్మించుట.	1,73,100/—	4,350/—	20—40
2.	డివిజనల్ ఇంజినీర్—ఆపరేషన్ ఆఫీసు ఆవరణలో డివిజనల్ ఇంజినీర్ వారికి క్వార్టర్సు నిర్మాణము.	23,000/—	600/—	10—20

2. భవనములకు సంబంధించిన డ్రాయింగు డిజైనులు విగ్రేలలోనిచ్చు రు.15—00 పై అదేవిధముగా కొరకు పంపబడును.

3. టెండరు నెట్లు 13-8-65 మధ్యాహ్నం 12-00 గం.లనుండి విక్రయించబడును.

4. టెండరు నెట్లు ఖరీదును సీడ్ అకౌంటెంట్, టి. ఎల్. సి. సర్కిల్, 2/440 సుబేదారి, హనుమకొండ పోస్టు (వరంగల్ జిల్లా) వారికి నగదుగా లేక మనియార్డరుద్వారా చెల్లించి టెండరు నెట్లు పొందవలెను.

5. టెండరు నెట్లు ఖరీదును ఏ పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు.

6. డిపార్టుమెంట్‌వారి నిర్ణీత ఫారములలో దాఖలు చేయబడని టెండర్లను లేక 25—8—65 తేది మధ్యాహ్నం 12—00 గం. లకు తరువాత దాఖలైన టెండర్లు లేక ధరావతుసొమ్ము మరియు యిన్‌కంటాక్సు వెరిఫికేషన్/క్లియరెన్సుసర్టిఫికేట్లు జతచేయబడని టెండర్లు నిరాకరించబడవచ్చును.

7. టెండరర్లు టెండరు కవర్లపైన ధరావతుసొమ్ము చెల్లించిన వివరములు అనగా డిమాండు డ్రాఫ్టు నెం. వగైరా. తప్పక వ్రాయవలెను. అట్లు వ్రాయబడని కవరు నిరాకరించబడి తెరువకుండగనే కంట్రాక్టరుకు తిప్పి పంపివేయ బడవచ్చును.

8. ఏ టెండరును గాని లేక అన్ని టెండర్లను గాని ఏ కారణము తెలుపకయే నిరాకరించుటకు లేక పనిని కంట్రాక్టర్లకు విభజించి ఇచ్చుటకును సూపరింటెండింగ్ ఇంజినీర్‌వారు అధికారము కలిగియున్నారు.

9. పోస్టు ద్వారా టెండరు నెట్లు పంపబడినపుడు రవాణాలో ఏర్పడు ఆలస్యములకు లేక ఎట్టి నష్టమునకు గాని ఎలక్ట్రిసిటి బోర్డు బాధ్యత వహించదు.

ఫోన్ : 95 హనుమకొండ } తంతి : SETLICON }

(సం) జె జగన్నాథరావు, సూపరింటెండింగ్ ఇంజినీర్.

వినాయక చవితికి

ఆంధ్రప్రజకు ఆంధ్రపత్రిక ప్రత్యేక కానుక!

ఆంధ్రపత్రిక స్వర్ణోత్సవ సంచిక

అర్ధశతాబ్ది ఆంధ్ర సమగ్ర స్వరూప ప్రతిబింబం

— ముఖ్య ఆకర్షణలు —

★ త్రివర్ణ ముఖ చిత్రం
★ 70 ప్రత్యేక వ్యాసాలు
★ 4 త్రివర్ణ చిత్రాలు
★ 40 వ్యంగ్య చిత్రాలు
★ ఇంకా అనేకం.....

నేడే మా యేజంటువద్ద మీకాపీ రిజర్వు చేసుకోండి

కాపీ వెల : రు. 5 మాత్రమే

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 32

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1965 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1.1.64. No relaxation for others save in exceptional circumstances; and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least 9 inches by 4 inches in size 23 × 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes), 6th September, 1965 (20th September, 1965 for applicants from abroad).

Post at S. No. 7 permanent. One post at S. No. 8 and posts at S. No. 13 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 2, 6, 9, 10 and 11 temporary but likely to be made permanent. Posts at S. No. 4 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 1, 3, 5, 12 and 14, and one post at S. No. 8 temporary but likely to continue. Post at S. No. 15 temporary but likely to continue on long term basis.

One post at S. No. 2 and posts at S. Nos. 11 and 14 reserved for Scheduled Castes; one post each at S. Nos. 1 and 4 reserved for Scheduled Tribes, if such suitable candidates available otherwise treated as unreserved.

1. ONE ASSISTANT PROFESSOR AT EME SCHOOL (SOUTH), SECUNDERABAD, MINISTRY OF DEFENCE. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 45 years and below. Qualifications essential (i) Master's degree in Electrical Engineering from a recognised University or equivalent. (ii) About five years' experience of teaching to Degree Engineering classes.

2. TWO EXECUTIVE ENGINEERS IN THE EXPLORATORY TUBEWELLS ORGANISATION, MINISTRY OF FOOD AND AGRICULTURE. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 45 years and below. Qualifications essential (i) Degree in Mechanical/Electrical/Civil Engineering from a recognised University or equivalent. (ii) About eight years' experience of execution of works of operation with heavy machinery including their maintenance.

3. ONE SENIOR INSPECTOR, DOCK SAFETY IN THE ORGANISATION OF THE CHIEF ADVISER FACTORIES. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering or Marine Engineering of a recognised University or Diploma in Marine Engineering awarded by the Ministry of Transport and Communications or equivalent. (ii) About five years' training/experience in a large engineering workshop or Government Departments including experience of dealing with the administration of the Factories Act or the Indian Dock Labourer's Act or as an Engineer Officer in a foreign going ship.

4. TWO ASSISTANT EXECUTIVE ENGINEERS (LECTURERS IN SURVEY), COLLEGE OF MILITARY ENGINEERING, KIRKEE, MINISTRY OF DEFENCE. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential: At least a second class degree in Civil Engineering of a recognised University or equivalent.

**5. THREE LECTURERS AT EME SCHOOL (SOUTH), SECUNDER

వియత్నాం: జాన్సన్‌కు ఎన్‌క్రూమా సందేశం

లండన్, ఆగస్టు 6 :

ఘనా ప్రత్యేక దూత శ్రీ కే సీ అర్మా హనోయ్‌లో జరిపిన మంతనాలను పురస్కరించుకొని ఘనా అధ్యక్షుడు క్వామే ఎన్‌క్రూమా అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు వియత్నాం విషయమై ప్రత్యేక సందేశాన్ని పంపిస్తున్నారని మనా రేడియో గతరాత్రి ప్రకటించింది.

మనా విదేశాంగమంత్రి శ్రీ ఆలెక్స్ క్వాసాన్‌పాకీ ఈ సందేశాన్ని అధ్యక్షుడు జాన్సన్‌కు అందజేయగలరనికూడా రేడియో తెలిపింది. శ్రీ పాకీ విన్న పాడుంకాలమే అక్రా నుంచి వాషింగ్టన్‌కు బయల్దేరారు.

శ్రీ క్వేసీఅర్మా అక్రా వచ్చిన వెంటనే అధ్యక్షుడు ఎన్‌క్రూమా ఆయనతో జరిపిన మంతనాల ఫలితముగా శ్రీ జాన్సన్‌కు సందేశాన్ని పంపించడం జరుగుతున్నదని రేడియో వివరించింది.

శ్రీ అర్మా గలానెంలో హనోయ్ వెళ్లి అధ్యక్షుడు ఎన్‌క్రుమా సందేశాన్ని ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్‌కు అందజేశారు.

జపాన్‌కు ఉత్తర వియత్నాం విరసన

హాంగ్‌కాంగ్, ఆగస్టు 6 : వియత్నాం పోరాటంలో వాషింగ్టన్‌కు టోక్యో తోడ్పడుతున్నందుకు ఉత్తర వియత్నాం నిన్న జపాన్‌కు తన విరసను తెలియజేసినదని, ఉత్తర వియత్నాం వార్తా సంస్థ వెల్లడించింది.

క్యూనా దీవిలోని గ్యాస్ స్థావరంనుంచి ఇయ్యికే విమాన స్థావరానికి బి—52 విమానాలు అమెరికా తరలించడానికి జపాన్ ప్రభుత్వం జూలై 27వ తేదీన అంగీకరించినదని, జూలై 29వ తేదీన అమెరికా బి—52 విమానాలు ఒకనావాస్థానంనుంచిదక్షిణ వియత్నాంపై దాడి జరిపాయని ఉత్తర వియత్నాం విదేశాంగమంత్రిత్వశాఖ తన విరసను లేఖలో పేర్కొన్నది. వియత్నాంపై అమెరికా జరుపుతున్న దురాక్రమణను జపాన్ అధికారులుకూడా తోడ్పడుతున్నారన్న విషయం దీనివల్ల విస్పష్టమవుతున్నదని, ఆ లేఖలో వివరించారు.

పాశ్చాత్య రాజ్యాలకు గార్డన్ వాకర్ సూచన

వార్సాంగ్ (దక్షిణ ఇంగ్లాండ్), ఆగస్టు 6 : చైనా, రష్యాలు దక్షిణ వియత్నాంను గుర్తించ గలిగితే, ఉత్తర వియత్నాంను తాము గుర్తిస్తామని పాశ్చాత్యరాజ్యాలు ప్రకటించాలని బ్రిటిష్ హోమ్ విదేశాంగమంత్రి శ్రీ పాట్రిక్‌గార్డన్ గార్డన్‌వాకర్ నిన్న సూచించారు.

అక్కడ జరిగిన ఒక సభలో శ్రీ గార్డన్ వాకర్ ప్రసంగిస్తూ, వియత్నాంలో శాంతి నెలకొల్పడానికి చైనాను సభ్యత్వాన్ని కల్పించాలని, వియత్నాంపై జరిగే శాంతి చర్చలకు ఫీట్‌కాంగ్ ప్రతినిధివర్గాన్నికూడా ఆహ్వానించాలని పేర్కొన్నారు.

వియత్నాం సంక్షోభం పరిష్కారంలో సమితి సహాయాన్ని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ కోరినందువల్ల చైనాను సమితిలో సభ్యత్వాన్ని ఇవ్వాలన్న వాదం బలపడుతోందని ఆయన అన్నారు.

వియత్నాం పోరాటంలో ఒక ప్రముఖ పక్షానికి సమితిలో సభ్యత్వం లేదనే సమితి సమర్థవంతంగా ఎలా పనిచేయగలదని ఆయన ప్రశ్నించారు.

—:o:—

గోవా అసెంబ్లీ సమావేశంవాయిదా

సభానాయకుడు హాజరుకాని కారణంగా

పనాజీ, ఆగస్టు 6 : గోవా ముఖ్యమంత్రి, శాసనసభా నాయకుడు శ్రీ దయాసాండుబందోడ్కర్ సరిగా సభకు హాజరు కాకపోవడంపై వచ్చిన వివాదం మధ్య నిన్న రెండుసార్లు గోవా శాసనసభ కార్యక్రమాలు వాయిదా పడినవి.

రెండవసారికూడా సభ వాయిదాకన్న తరువాత సమావేశమైన అంతరాలము జరిగి 26వ శాసనసభ సమావేశం ప్రారంభమైన తర్వాత మొదటిసారిగా శ్రీ బందోడ్కర్ సభకు వచ్చారు.

అంతకుముందు ప్రతిపక్ష నేతలు శ్రీ శశ్మాలోకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సమావేశానికి హాజరుకావడం లేదని ఆరోపించారు. ఆయన అసెంబ్లీ సభ్యులు కాకపోవడం వల్ల ఆయన సభకు హాజరు కావడం లేదని సభ్యులు పేర్కొన్నారు.

కొద్ది నిముషాల సమావేశానంతరం అంతరం పరిస్థితి నిమిత్తం ఒక సభ్యుడు సభకు విజ్ఞప్తి చేశారు.

దానికి సభానాయకుడు జవాబుచెబుతూ సభలో సమాధానాలు చెప్పడం గురించి ఎవరైనా సభ్యుడు గొడవచేస్తే అలాంటి పరిస్థితులు ఏర్పడకుండా నివారించడానికి ప్రయత్నించగలనని తాను సభానాయకుడు మాత్రమేనని ఆయన సభలో తేలు అన్నారు.

ఆ సమయంలో 15వ నిముషంలోపు సభను సభానాయకుడు వాయిదా వేశారు.

రెండవసారి సభ ప్రారంభమైన తరువాత అంతరాలము శ్రీ బందోడ్కర్ సభకు వచ్చారు.

1965 దేవాదాయ సంస్థల బిల్లు

ప్రవేశ పెట్టడానికి శాసనసభ అనుమతి మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 6 : 1965 ఆంధ్రప్రదేశ్ ధర్మదాయ, హిందూచేదాయ సంస్థల బిల్లును ప్రవేశ పెట్టడానికి ఆంధ్రప్రదేశ్ శాసన సభ నేడు అనుమతిని ఇచ్చింది.

ఈ బిల్లును ప్రవేశ పెట్టడానికి అనుమతించాలని కోరుతూ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పీ. వీ. నరసింహారావు ముఖ్య మంత్రి తరపున ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

అనధికార తీర్మానాలపై చర్చకు కేటాయించిన రోజున అధికార బిల్లును ప్రవేశ పెట్టడానికి ప్రతిపక్ష సభ్యులు తమ వ్యతిరేకతను తెలిపారు.

మంత్రి బిల్లును ప్రవేశ పెట్టడానికి సభావతికి అనుమతి ఇచ్చారని, ఉపసభాపతి శ్రీ వాసుదేవ నాయక్ ప్రకటించారు.

1965, ఆంధ్రప్రదేశ్ వెనకకు పంట భూమి శిస్తు, మదింపు బిల్లును ప్రవేశ పెట్టడానికి రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డికి కూడా శాసన సభ అనుమతిని ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్ అధికార భాషా బిల్లు

ప్రజాభిప్రాయ సేకరణకు విడుదల

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 6 : 1964 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ అధికారభాషా బిల్లు, 1965 నవంబర్ 15వ తేదీలోగా ప్రజాభిప్రాయ సేకరణకు విడుదల చేశారు.

ఈ బిల్లును 1964 డిసెంబర్ 7వ తేదీ గల ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజెట్ ఆరవభాగం "ఏ" లో ప్రచురించారు.

బిల్లులో ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు తమ అభిప్రాయాన్ని 1965 నవంబర్ 15వ తేదీలోగా శాసన సభా కార్యదర్శికి సంపవచ్చు.

ఉగాండా ప్రధాని డాక్టర్ ఎ. మిల్టన్ ఒబోటే ఈనెల 3వ తేదీన రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను రాష్ట్రపతి భవనంలో కలుసుకున్నారు.

చైనా భారత వివాదం: ఒబోటె శాస్త్రి చర్చలు

ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకున్నట్లు ఉగాండా ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 6 :

ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రితో తన చర్చల సందర్భంలో చైనాతో భారత్ సంబంధాలను గురించి తాము ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకున్నామని ఉగాండా ప్రధాని డాక్టర్ మిల్టన్ ఒబోటె నేటి ఉదయం ఇక్కడ చెప్పారు.

బొంబాయి వెళ్లడానికి ముందు పాలం విమానాశ్రయంలో పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఆయన పై విధంగా అన్నారు.

తన ఢిల్లీ పర్యటన భారత్— ఉగాండాల మధ్య సంబంధాలను పటిష్టం చేయడానికి తోడ్పడిందని డాక్టర్ ఒబోటె అన్నారు.

అంగోలా, మొజాంబిక్‌లలో స్వాతంత్ర్య పోరాటం వరకటి సమస్యలపై ఉభయ దేశాల వైఖరి ఒకటేనని ఆయన చెప్పారు.

ఒకవిలేఖరి : చైనాతో భారత్ సంబంధాల పరిస్థితిని ఆఫ్రికాలో పూర్తిగా అర్థం చేసుకోలేదని ఈ దేశంలో ఒక అభిప్రాయం ఉన్నది.

ఒబోటె : "ఈ విషయంలో మనం ఒకరి నొకరు అపార్థం చేసుకోవద్దు. నాకు పూర్తిగా తెలియదని మీరనుకోవద్దు. నాకు ఈ సమస్యను గురించి కొంత తెలుసు. ఈ విషయంపై మేము ఒకరి అభిప్రాయాలు మరొకరికి తెలుపుకున్నాం."

మిగిలిన ఆఫ్రికా విషయంలో ఈ విషయం అక్కడ సరిగా అవగాహన చేసుకోవడం జరగలేదని మీరు భావించినట్లయితే, దానికి మీరు ఏదో ఒకటి చేయాలని శ్రీ ఒబోటె అన్నారు.

ఆఫ్రికాతో మైత్రిని వాంఛించే విదేశీ పైనాంకితో తమ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న దేశాలకు తమ సమర్థనను వ్యక్తం చేయు వలసి ఉంటుందని డాక్టర్ ఒబోటె పునరుద్ఘాటించారు.

డాక్టర్ ఒబోటెను విమానాశ్రయం వద్ద ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి, విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్, దౌత్యాధికారులు, ఆఫ్రికన్ విద్యార్థులు వీడ్కోలు చెప్పారు.

డాక్టర్ ఒబోటె బొంబాయిలో ఒక రోజు ఉండి రేపు ఉదయం ఉగాండా బయలుదేరి వెళతారు.

ఒబోటే బొంబాయిరాక

బొంబాయి, ఆగస్టు 6 : ఉగాండా ప్రధాని డాక్టర్ మిల్టన్ ఒబోటె ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి నేడిక్కడకు వచ్చారు.

విమానాశ్రయం వద్ద మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పీ. వీ. చరియన్ ఆయన భార్య, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ చౌహాన్, బొంబాయి మేయరు శ్రీ సాదికర్, ప్రముఖులు స్వాగతం చెప్పారు.

పెట్రోలియం ఉత్పత్తులు

1971 నాటికి 75 శాతం అభివృద్ధి

మద్రాసు, ఆగస్టు 6: 1971 నాటికల్లా దాదాపు 75 శాతం పెట్రోలియం ఉత్పత్తులు ప్రభుత్వ సంస్థ అయిన ఇండియన్ ఆయిలుకంపెనీ స్వాధీనంలో ఉండగలవని కేంద్ర పెట్రోలియం శాఖమంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నేడిక్కడ చెప్పారు. కొత్త ప్రైవేటు ఆధ్వర్యరంగంలోనే ఉంటాయనీ, ప్రైవేటు కంపెనీలుకూడా పంపిణీకి ప్రభుత్వ కంపెనీపైనే ఆధారపడవలసి ఉంటుందని ఆయన అన్నారు.

వచ్చే సంవత్సరాంతంలోగా పెట్రోలియం ఉత్పత్తిలో సగానికి పైగానే ఇండియన్ ఆయిల్ కంపెనీ చేస్తుందని శ్రీ కబీర్ ఈ ఉదయం పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

ఉత్పత్తిని పెంచినందువల్ల 1965 వరకు దాదాపు 14 నుంచి 15 కోట్లు వరకూ విదేశమారక ద్రవ్యాన్ని పొదుపు చేయటం జరిగిందని, మంత్రి వెల్లడించారు.

శాస్త్రి, టిటోలపై హనోయ్ విమర్శ

హాంగ్‌కాంగ్, ఆగస్టు 6 : యుగోస్లావియా భారత దేశాలు అమెరికా విధానాలను సమర్థించాయని, ఉత్తరవియత్నాం ప్రభుత్వం నేడు ఆరోపించింది.

బెల్‌గ్రేడులో ఆగస్టు 1వ తేదీనాడు, భారత్, యుగోస్లావియాల సంయుక్త ప్రకటన వారి ఆసియా నైజాన్ని స్పష్టంగా ప్రకటించిందని, ఉత్తర వియత్నాం అధికార వార్తాసంస్థ పేర్కొన్నది. అందులో శ్రీయుతులు శాస్త్రి, టిటోలు, పెద్ద హంగామాగా అమెరికా, శాంతియత్నాలను గురించి ప్రస్తావించారు. పైగా, అమెరికా సమితివిగూడా, వియత్నాంపై తన దురాక్రమణకు వాడుకోవడాన్ని కూడా వారు మెచ్చుకున్నారు అని ఆ వార్తాసంస్థ పేర్కొన్నది.

సహకార రంగంలో పారిశ్రామిక వాటిక

సనత్‌నగర్‌లో నెలకొల్పేందుకు ప్రభుత్వం యోచన: శాసనసభలో మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 6:

సనత్‌నగర్ పారిశ్రామిక వాటికలో 91 కర్మాగార భవనాలు పూర్తి అయినవనీ, అందులో 89 స్వాధీనం చేసుకోబడినవనీ, ఈ పారిశ్రామిక వాటిక విస్తరణకు ప్రతిపాదనలు కలవని రాష్ట్ర ఆర్థిక, పరిశ్రమ శాఖల మంత్రి డాక్టర్ ఎం చెన్నారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

శ్రీ వజ్రమేలుచెట్టి ప్రశ్నకు ఆర్థిక మంత్రి సమాధానమిస్తూ సనత్‌నగర్ (హైదరాబాద్)లో సహకార రంగంలో పారిశ్రామిక వాటిక నెలకొల్పాలనే ప్రతిపాదన కూడా వున్నట్లు తెలియచేశారు.

శ్రీ వేమయ్య ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ చంచల్ గూడాలో 108 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ముద్రణాలయం నిర్మాణం 1969—70 ఆర్థిక సంవత్సరానికి పూర్తి కాగలదని తెల్పారు. అంతే ముద్రణాలయ భవనాలతోపాటు నివాసపు గృహాలు నిర్మించే ప్రతిపాదనలు లేవని చెప్పారు.

హిందీ బోధన

గ్రామాలు తెలంగాణాలో 4వ తరగతినుంచి, ఆంధ్ర ప్రాంతంలో 6వ తరగతినుంచి హిందీ బోధించడమనేదాన్ని శ్రీ నరసింహారావు చెప్పారు. అయితే ఏ పాఠశాలలో వారైనా ఆంధ్ర ప్రాంతంలో 4వ తరగతినుంచి హిందీ బోధించేందుకు నిర్ణయించారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర ప్రాంతంలో 4వ తరగతినుంచి హిందీ నిర్బంధంగా ప్రవేశపెట్టడంకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ఉపాధ్యాయులు లభించనందువల్ల, 1 నుంచి 7వ తరగతి వరకు విద్యా ప్రణాళిక పరిశీలించి చేయడానికి పూర్తిగా పని జరగలేదు.

మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ హైదరాబాద్ నెహ్రూ, మల్టీ పర్పస్ పాలశాలల్లోనూ వాటి నిధి భారంతో నిమిత్తం లేకుండా కోరం ఒక మెంబరు గ్రేడ్ హిందీ పండితులు పనిచేయాలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం వారు శాలల నిమిత్తం నిధి ఇచ్చిన పక్షంలో పనిచేస్తారు. కాగలదని తెల్పారు.

మలేరియా నిర్మూలన కార్యక్రమం

రాష్ట్రంలో ప్రస్తుతం 33.5 జిల్లాలు మలేరియా నిర్మూలన కార్యక్రమ విభాగాలు నడిచేస్తున్నాయని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శేషయ్య ప్రకటించారు. శ్రీ పీ. వీ. నాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. అయితే ఏ పాఠశాలలో వారైనా ఆంధ్ర ప్రాంతంలో 4వ తరగతినుంచి హిందీ బోధించేందుకు నిర్ణయించారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర ప్రాంతంలో 4వ తరగతినుంచి హిందీ నిర్బంధంగా ప్రవేశపెట్టడంకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి ఉపాధ్యాయులు లభించనందువల్ల, 1 నుంచి 7వ తరగతి వరకు విద్యా ప్రణాళిక పరిశీలించి చేయడానికి పూర్తిగా పని జరగలేదని ఆయన తెల్పారు.

జనరల్ మలేరియా ఇన్‌స్పెక్టర్లు, పబ్లిక్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ల అనుభవాలు వృథాగా పోకుండ, వారికి వేమయ కుటుంబ నియంత్రణ శాఖకు వినియోగించుకోవాలని ప్రభుత్వ సంస్థం నిర్ణయం చేసిందని మంత్రి చెప్పారు. అందులకు ఆ ఇన్‌స్పెక్టర్లను కుటుంబ నియంత్రణ శాఖలో పర్యవేక్షకులుగా చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు.

గ్రామోద్యోగుల సమస్యపై సత్వర నిర్ణయం అవసరం

ముఖ్యమంత్రికి 59 మంది శాసనసభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 6:

గ్రామ పరిపాలనా వ్యవస్థ భవిష్యత్తుపై సాధ్యమయినంత త్వరలో నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఎంతైనా కలదని 59 మంది శాసన సభ్యులు సంతకాలుచేసి ముఖ్యమంత్రి శ్రీ కే బ్రహ్మానందరెడ్డికి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు

ఈ విజ్ఞాపన పత్రంపై సంతకాలు చేసినవారిలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ పీ. వెంకటేశ్వర్లు, శ్రీ లెన్నేటి విశ్వనాథం గారలు, 18 మంది కాంగ్రెస్‌వారులు వున్నారు.

సంక్షేపంగా గ్రామ ఉద్యోగులు నిలుపుదలే పద్ధతి అమలుచేస్తూ, సమగ్ర కార్యక్రమ నిర్ణయం యివ్వవలసిన, గ్రామ పరిపాలనాధికారి నిర్మూలన చేయడం ప్రభుత్వం ఉద్దేశం సంతోషకరమైనదని, ఈ సంస్థం కొందరు ప్రముఖులు నిర్ణయం తీసుకోలేదని ఆ విజ్ఞాపనపత్రంలో పేర్కొన్నారు.

అధికారులు గ్రామోద్యోగులలో అనిశ్చిత స్థితి వ్యాపించిందనీ, ఆ విజ్ఞాపనపత్రంలో పేర్కొన్నారు. భారీగా భర్తీ చేయడం లేదు, భూమి ఉద్యోగంలో పన్నులు పెంచడం నిలుపుదల కూడా ఆందోళనకరమైనది వుంది.

సంబంధిత్య పద్ధతిని ఈ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పద్ధతిని పరిస్థితులను ఈ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి ఈ విధంగా ఆందోళనకరమైన పరిస్థితి కావలసి వచ్చిన పక్షంలో పేర్కొన్నారు.

దొంగ రవాణా నిరోధానికి శ్రీ తెన్నేటి సూచన

[1 వ పేజీ తరువాయి]

సరుకును ఆయా సంఘాల గోదాములలోనే వుంచుకోవాలి. ఒక ప్రాంతంలో పండిన ఆహార ధాన్యాలు మరొక ప్రాంతానికి వెళ్లరాదు. అలాగే, తరుగు ప్రాంతానికి సరఫరా చేయాలంటే అప్పుడు పౌర సరఫరా శాఖవారి సహాయంతో సరుగా అక్కడి సంఘానికి మిగులు ప్రాంతానికి చెందిన సంఘం సరుకు పంపాలి. ఇందువల్ల మధ్యవర్తుల చేతులలో సరుకుపడకుండా, అధిక ధరలకు దొంగ రవాణాకు దారితీయకుండా వుంటుంది. ఈ సహకార సంఘాలు రైతులనుంచి గిట్టుబాటు ధరకు సరుకును కొనడానికి ప్రభుత్వం అర్థికంగా సహాయ పడాలి."

రేషనింగు అమలు జరపాలంటే వినియోగదారు ఇంటికి కావలసిన ఆహార పదార్థాలను, ఇతర ముఖ్య వస్తువులను తీసుకు వచ్చి అందజేసే సౌకర్యం వుండాలనీ, లేనట్లయితే రేషనింగ్‌ను అమలు చేయవద్దనీ శ్రీ తెన్నేటి కోరారు. ప్రస్తుత ఆహార సంస్థ 3500 టన్నుల బియ్యం కావలసిన చోట 1500 టన్నులు కూడా యివ్వ లేకుండా వుందనీ, ఇట్టి పరిస్థితులలో రేషనింగ్ ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. సరుకు సేకరించడానికి పంపిణీ చేయడానికి కావలసిన పటిష్టమైన యంత్రాంగాన్ని కూడా ప్రభుత్వం ఏర్పరచుకోవాలని శ్రీ విశ్వనాథం సూచించారు.

ప్రారంభంలో 29వ తేదీన అసంపూర్తిగా ముగించిన తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ శ్రీ కె. గోవిందరావు (కమ్యూనిస్టు) విశాఖపట్నం జిల్లాకు కావలసిన సరుకును సరఫరా చేయలేక పోతున్నదని ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

శ్రీ ఎం. బొగారెడ్డి (కాంగ్రెసు) ఉత్పత్తిని పెంచడానికి రైతులకు కావలసిన పదుపాయాలు కలుగజేస్తేనేగాని ఈ ఆహార సమస్య పరిష్కారంవాదని చెప్పారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (కమ్యూనిస్టు) ఉత్పత్తి పెంచాలంటే బంజరు భూములు పంపిణీ జరగాలనీ, సాగవుతున్న బంజరు భూములకు పట్టాలు యివ్వాలనీ కోరారు. గ్రామీణ ప్రాంతాలలో అయిల్ ఇంజన్‌లకు కావలసిన అయిల్‌ను శీఘ్రంగా అందజేసేందుకు గట్టి చర్యలు అవసరమన్నారు.

శ్రీ జి. సూర్యనారాయణ (కాంగ్రెసు) విశాఖ పట్నం మార్కెట్‌లో బియ్యం నిల్వలు మాయమవుతున్నాయనీ, కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

శ్రీ జె. మల్లారెడ్డి (యు. డి. ఎఫ్.) ఈ తీర్మానాన్ని వ్యతిరేకించారు. రైతులకు కావలసిన పనిముట్లు సరసమైన ధరలకు అందేవిధముగా చూడాలనీ, దొంగరవాణాను అరికట్టడానికి సమర్థవంతమైంది ఇరుగు పొరుగు రాష్ట్రాలను కోరాలనీ అన్నారు. చెక్ పోస్టులు పెంచాలని కూడా సూచించారు.

శ్రీ పీ. శివయ్య (కమ్యూనిస్టు) చెక్‌పోస్టులు పటిష్టం చేయాలనీ అక్కడి అధికారులు లంచాలు పుచ్చుకోకుండా గమనిస్తూ వుండాలనీ కోరారు. ప్రభుత్వమే ధాన్య సేకరణలో గుత్తాధికారాలను కలిగి వుండాలని ఆయన సూచించారు. భారత రక్షణ నిబంధనల కింద దొంగ నిల్వలకు బాధ్యులైన చీకటి బజారు వ్యాపారస్తులను శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ జి. సి. కొండయ్య (కాంగ్రెసు) దేశంలో 5 శాతం ఆహార కొరత వున్నదనీ, ఇదివచ్చే కొన్ని సంవత్సరాలవరకు కూడా వుంటుందేమోననే భయం కూడా కలుగుతోందనీ అన్నారు. బంజరు భూముల పంపిణీ, వాటికి పట్టాలు యివ్వడంవల్లనే ఆహార సమస్య తొలగుతుందనే అభిప్రాయాన్ని ఆయన వ్యతిరేకించారు. ఆహార ధాన్యాల వ్యాపారాన్ని జాతీయం చేసినట్లయితేనే ఈ సమస్యను అరికట్టగలమా అని ఆయన ప్రశ్నించారు. జాతీయం చేసినట్లయితే 10 లక్షలమందినుంచి వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవలసి వుంటుందనీ దీనివల్ల సంపత్తిలో అసమానత ఏర్పడుతుందనీ, అంచగాండితనానికి దారితీస్తుందనీ ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం సహకార వినియోగదారుల సంఘాలు కేవలం జూట సంచులు (గ్యాంబ్లింగ్ బెస్ట్) గా మారుతున్నాయని ఆయన విమర్శించారు. ఉత్పత్తి అవుతున్న సరుకు ఎవరికి ఎక్కడెక్కడ ఎంతెంత కావాలో నిర్ణయించి ఒక పద్ధతిగా సరఫరా చేయడం వల్ల పరిస్థితి తెలుసుకుంటుందనీ ఇందుకు కేవలం రైలు బండ్లనైనే ఆధారపడక రవాణా సౌకర్యాలు కూడా చేసుకోవడం అత్యవసరమని ఆయన సూచించారు.

రేషనింగ్ విధానాన్ని శ్రీ కొండయ్య వ్యతిరేకిస్తూ రేషనింగ్‌వల్లనే ధరలను అరికట్టగలమనేఅభిప్రాయం సరియైనదికాదని చెప్పారు.

శ్రీ కె. నారాయణస్వామి (కాంగ్రెసు) చట్టబద్ధమైన రేషనింగ్‌ను ప్రవేశపెట్టే ప్రతిపాదనకు తన అనుమతిని వెల్లడించారు. బంజరు భూములకు వెంటనే పట్టాలివ్వాలని కోరారు.

శ్రీ సి. విఠల్‌రెడ్డి (కమ్యూనిస్టు) ఉత్పత్తి పెరగాలంటే భూసంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. ఎరువులు సదాలంతో సరఫరా చేయాలనీ, మార్కెటింగ్ సంఘాలు సరిగా పనిచేయడంలేదని అన్నారు.

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

హిందూస్థాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్
హైదరాబాద్
Advertisement No HMT V/Hyd R/015
కావలెను

1. ఉద్యోగము : సర్వు (స్క్రీ)
జీతము స్కేలు : రు. 100 8—210.
వయస్సు : 30 సం. లకు మించరాదు.
అర్హతలు, అనుభవము :
నీక్ సర్వింగ్ మరియు మిడ్‌వైఫరీలో సీనియర్ గ్రేడ్ అర్హతలు పొందియుండవలెను. పేరుగల ఆసుపత్రిలో కనీసము 3 యేండ్లు పనిచేసిన అనుభవము వుండవలెను.

2. ఉద్యోగము : స్టోర్ కీపర్ 'బి'
జీతము స్కేలు : రు. 100—6—160.
వయస్సు : 30 సం. లకు తక్కువ వుండవలెను.
అర్హతలు, అనుభవము :
అభ్యర్థులు మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష పాసై యుంటూ, కనీసము 3 యేండ్లు ఇంజనీరింగు స్టోర్సునందు పనిచేసిన అనుభవము వుండవలెను. పనిముట్లు మరియు కొంత పరికరములలో పరిపూర్ణ పరిజ్ఞానము వుండవలెను.

3. ఉద్యోగము : సెమి స్కిల్డ్ వర్కర్లు
షేపింగ్ మెషీన్ ఆపరేటర్లు, డ్రిల్లింగ్ మెషీన్ ఆపరేటర్లు, స్లాంటింగ్ మెషీన్ ఆపరేటర్లు, ఫిట్టర్లు, స్క్రేపర్లు, షీట్‌మెటల్ ఫిట్టర్లు, పెయింటర్లు, పేటర్న్ మేకర్లు, కార్పెంటర్లు, కార్పెంటర్ మెషీనిస్టులు, వెల్డర్లు, బ్లాక్‌స్మిత్‌లు, ఎలెక్ట్రో ప్లేటర్లు, టూల్ షార్పనర్లు.
జీతము స్కేలు : రు. 85—5—135.
వయస్సు : 30 యేండ్లకు పైన వుండరాదు.
అర్హతలు, అనుభవములు :
టెక్నికల్ గ్రూప్ నుండి ఎన్నుకొన్న సబ్జక్టులతో హెచ్. ఎస్. సి. మల్టీ పర్పస్ పరీక్ష కావలెను. మెషీన్ డ్రాయింగులు చదువగల శక్తిగలవారు, ఆయా వృత్తులలో కనీసము 2 యేండ్ల కాలము అనుభవము గలవారికి ప్రాధాన్యత చూపబడును.

4. ఉద్యోగము : పోర్టర్లిఫ్ట్ ట్రక్/ఇ. ఓ. టి. క్రేన్ / మొబైల్ క్రేన్ డ్రైవర్లు :
జీతము స్కేలు : రు. 85—5—135.
వయస్సు : 30 యేండ్లకు మించరాదు.
అర్హతలు, అనుభవములు :
హైస్కూలు స్థాయి విద్యార్హతలు వుంటూ, తేలిక/భారమైన బండ్లను నడుపుటకు లైసెన్సు పొందివుండవలెను. ఎలెక్ట్రిసిటీతోనడుపబడుమొబైల్ క్రేనులు/ఓవర్ హెడ్‌క్రేనులు డీజిల్ / బ్యాటరీతో నడుపబడు పోర్టర్ లిఫ్ట్ ట్రక్కులలో పరిచయము వుండవలెను. కనీసము 2 యేండ్ల అనుభవము వుండవలెను.

5. ఉద్యోగము : ఫైర్‌మెన్.
జీతము స్కేలు : రు. 70—4—110.
వయస్సు : 30 యేండ్లకు మించి యుండరాదు.
అర్హతలు, అనుభవము.
8వ తరగతివరకు చదివి వుండవలెను. రాష్ట్రప్రభుత్వ ఫైర్ సర్వీసెస్ ట్రెయినింగ్ స్కూలునందు ఫైర్‌మెన్ ట్రెయినింగు పొందియుండవలెను. రాష్ట్ర ఫైర్‌సర్వీస్ శాఖయందు గాని లేక ప్రముఖ పారిశ్రామిక సంస్థ యందుగాని కనీసము 3 యేండ్లు అనుభవము వుండవలెను.

షరా : (1) ఇతర అన్ని అర్హతలు సమానముగవున్నప్పటికిన్ని షెడ్యూల్డు కులములకు/తెగలకు చెందిన అభ్యర్థులకు ప్రత్యేకత చూపబడును.
(2) ఎక్కువ విద్యాయోగ్యతలు గలిగి ఆయా ఉద్యోగములకు తగియున్న అభ్యర్థులకు హెచ్చు స్కేలు జీతము యిచ్చే విషయములో కంపెనీవారికి అధికారము గలదు. మరియు ఇట్టివారి విషయంలో అర్హతలు అనుభవము, వయస్సు విషయమై కొంత సడలింపులు కూడా చూపబడవచ్చును.
(3) స్కూలు లేక కాలేజి అధికారులచే రిజిస్టరు చేయబడిన వయస్సు లేక కంపెనీ మెడికల్ ఆఫీసరుచే నిర్ణయింపబడిన వయస్సు రుజువుగా తీసుకొనబడును.
4) అన్ని ఉద్యోగములకు, కంపెనీ రూల్సు ప్రకారము డి. యే. యివ్వబడును.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, లేక క్వాజీ—గవర్నమెంటు ఆఫ్ ఇండియా సర్వీసులందు గాని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పారిశ్రామిక సంస్థ అందుగాని లేక రాష్ట్ర ప్రభుత్వము లేక రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, వీనియందు పనిచేయువారు తమ దరఖాస్తులను తమ సిపార్సుమెంటు అధికారులద్వారా పంపవలెను.

బయట ఊర్లలో నివసించు అభ్యర్థులను ఇంటర్వ్యూ కొరకు ఎన్నుకోబడిన యెడల కంపెనీ రూల్సు ననుసరించి రాకపోకల రైల్వే ఖర్చులు యివ్వబడును.

దరఖాస్తు ఫారములు కావలసినవారు జాయింట్ జనరల్ మేనేజరు, హిందూస్థాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్, 2—3 మైల్స్, సరిపల్లి రోడ్, బాలానగర్‌పోస్టు, హైదరాబాద్—37 (ఎ. పి) వారికి ఫారము ఒకటికి 0- 50 పైసల విలువగల క్రాస్డ్ పోస్టల

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ శు॥ ఏకాదశి 1965 సం. ఆగస్టు 7 శనివారం

శు॥ ఏకాదశి: తె. 5—30; నక్షత్ర: రా. 10—48; వర్జ్యం: లేదు.

1965 సం. ఆగస్టు 8. ఆదివారం

ఆది॥ ద్వాదశి: పూర్తి; మూల: రా. 12—44; వర్జ్యం ఉ. 7—27 మొదలు 9—11 వరకు; రా. 11—0 మొదలు 12—44 వరకు.

ఆంధ్రపత్రిక

ఎరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ శు॥ ఏకాదశి శనివారం

అప్రమత్తత అత్యవసరం

—:o:—

గవర్నర్ ప్రసంగంపై శాసనసభలో నేను, శాసన మండలిలో నేను జరిగిన చర్చకు ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చారు. ఆ సమాధానం అనేక విధాలుగా ముఖ్యమైంది. ఎందుచేతనంటే రాష్ట్రానికి సంబంధించి వర్తమాన వ్యవహారాలను గూర్చేగాక, భవిష్యత్ సమస్యలనుగూర్చి గూడా ఆయన యీ సమాధానంలో ప్రస్తావించారు.

ఈ ప్రస్తావనలో ముఖ్యమైంది విదవ ఉక్కు కర్మాగారం విషయం. ఈ కర్మాగారాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కడ ఏర్పాటుచేయాలని ఒక విధమైన ప్రచారం సాగుతున్నది. విచిత్రం ఏమంటే నాల్గవ ప్రణాళికలో ఉక్కు పెట్టుబడిని యేమాత్రం తగ్గించినా, ఆంధ్రప్రదేశ్ తాలూకు ఇతర కార్యక్రమాలే గాక, ఈ ఉక్కు కర్మాగారం నిర్మాణం వ్యవహారం కూడా దెబ్బతిని పోవచ్చునని ముఖ్యమంత్రి యీ ప్రసంగంలో వెల్లడించారు.

నాల్గవ ప్రణాళికలో మొత్తం 21 వేలు – 22 వేల 500 కోట్ల రూపాయిల పెట్టుబడి అందనా వేశారు. ఇప్పుడేమి, ఇంతకు ముందేమి, ఈ పెట్టుబడి మొత్తాన్ని తగ్గించాలని, 18 వేలు–19 వేలకోట్ల రూపాయలు పరిమితిలోనికి ఆ మొత్తాన్ని కుదించాలని సలహా ఇస్తూవచ్చినవారు వున్నారు. అంతేగాక యీసంవత్సర ప్రణాళిక మొత్తంలో కూడా కోతపెట్టగలిగేటట్లు వుంటుంది అటువంటి సందర్భంలో ఈ కర్మాగారానికి కేటాయించవలసిన మొత్తం ఎందుకు మినహాయించవలసిన అవసరం ఏర్పడాలి? ఇంకో ప్రాజెక్టును దేనినైనా మినహాయించవచ్చు. 19 వేల కోట్లకు, 22500 కోట్లకు అట్టే తేడా లేదు; అంత మొత్తంలో 3 వేల కోట్లు ఒక లెక్క కాదు. ఈ మూడు వేల కోట్ల పైచిలుకు తగ్గింపును వాంఛిస్తున్నవారు ఏ న్నులభాగాన్ని దృష్టిలో పెట్టుకొని మాట్లాడుతున్నారు. ఇంతకీ ఈ ఉక్కు ప్రాజెక్టుకు 400 కోట్ల పైచిలుకు ఖర్చు అందనా వేశారు. ఈ మొత్తం అంతా యీ ఒక్క నాల్గవ ప్రణాళికలోనే అవసరం కాదు. దీని తాలూకు మిగులు కార్యక్రమాన్ని బిదవ ప్రణాళికలో కూడా కొనసాగించవలసి వుంటుంది అటువంటి సందర్భంలో ఈ కర్మాగారానికి కేట

కేంద్ర ఆరోగ్య పథకం డాక్టర్ల రాజీనామా

ఆలోచన : ప్రభుత్వ వైఖరి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5 : కేంద్ర ఆరోగ్య పథకం తాలూకు డాక్టర్లు తలపెట్టిన రాజీనామాల ఆలోచన "స్వతంత్రంగా సమర్థనీయమైనది కాదు!"అని కేంద్ర ఆరోగ్యశాఖ లఘు కార్య ప్రతినిధి ఒకరు నేడు వ్యాఖ్యానించారు.

సి. హెచ్. ఎస్. డాక్టర్ల సమిష్టి కార్యకరణ సంఘం, యీ పథకం తాలూకు డాక్టర్ల వందరిని ఆగస్టు 15 వాటికి మూకు ఉమ్మడిగా రాజీనామాలను అందజేయనలసిందిగా కోరి ఉంది.

జూన్ 30న ప్రభుత్వం యీ డాక్టర్లకు సంబంధించి ప్రకటించిన కొత్త జీతాస్కేళ్లు పట్ల అసమ్మతిగా వీరు ఈ రకమైన కార్యచరణకు నిర్ణయించుకున్నారు.

ఆగస్టు 15 న సి. హెచ్. ఎస్. డాక్టర్ల మండలి సర్వసభ్య సమావేశం జరుగుతుంది. అప్పటికి దాదాపు 800 మంది డాక్టర్ల రాజీనామాలు ప్రోగు పడవచ్చునని అనుకుంటున్నారు. అప్పుడు ఆ రాజీనామాలను కార్యచరణ సంఘం కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖకు సమర్పిస్తుంది.

డాక్టర్ల కోర్కెలను గురించి మాట్లాడుతూ, ఆరోగ్యసంక్షేమశాఖ ప్రతినిధి యీ విషయంలో ప్రభుత్వంవారి వైఖరిని వివరించారు. కొత్త జీతాల స్కేళ్లను ప్రకటించడంలో ప్రభుత్వం యీ డాక్టర్ల కోర్కెలను దాదాపుగా ఆమోదించిం దన్నారు. వీటికి కొత్తగా ప్రకటించిన జీతాల స్కేళ్లను ఇతర అఖిలభారత సిబ్బంది రేట్లతో సరి తూచుతూ ఉన్నాయన్నారు.

రేషనింగ్ విధానం

(1 వ పేజీ తరువాయి)

ఎక్కువగా ధాన్యాన్ని సేకరించి తమ లఘీ పంలో వుంచుకోవాలని కూడా ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది.

గరిష్ఠ ధరలను నిర్ణయించాలని ఉప్పలాధికార సంఘం చేసిన సిఫార్సులను సమావేశం ఆమోదించింది. ఏ రాష్ట్రానికైనా ఈ విషయంలో ఇబ్బందు లేమైనావుంటే ఆ సంద ర్భాన్నిబట్టి పరిశీలించాలని కూడా ముఖ్య మంత్రులు నిర్ణయించారు.

(గత సంవత్సరం బీహారుకు ఇట్టి మినహాయింపు లభించింది.)

గరిష్ఠ ధరలను నిర్ణయించడంలో, వాటిని కటినంగా అమలుజరుపుదుమనే ఇబ్బంది వున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ముతకధాన్యాలు, పప్పుధాన్యాల రవాణా విషయంలో కూడా ఏ రాష్ట్రాని కా రాష్ట్రం ప్రత్యేక మందలంగా పరిగణించడం జరుగుతుంది. బియ్యం, గోధుమ విషయంలో వలెనే, ముతకధాన్యాలు, పప్పుధాన్యాల మిగులు, తరుగులను ప్రణాళికాసంఘం నిర్ణయిస్తుంది. ప్రభుత్వపరంగా ఈ మిగులు ధాన్యాలను ఆ యా మిగులు రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలకు లేక ఆహారధాన్యవ్యాపార కార్పొరేషన్‌కు అందజేయవలసి ఉంటుంది.

గ్రామాలకు సమాధానమిస్తూ, దశల వారిగా మొత్తం రేషనింగ్ కార్యక్రమాన్ని, పూర్తిగా అమలుజరుపడానికి ఉప్పలాధికార సంఘం అంచనాప్రకారం అధిక కాలవ్యవధి అవసరం కాగలదని ఆయన వివరించారు.

లక్ష, అంతకు పైబడిన జనాభాకల పట్టణాలు, పారిశ్రామికప్రాంతాలలోనూ అంటూ రేషనింగ్ అమలును 12 నుంచి 15 నెలల లోగా పూర్తిచేయాలని ఉప్పలాధికారసంఘం సిఫార్సు చేసింది.

రేషనింగ్ అమలుజరిగే పెద్దనగరాలలో బియ్యం ప్రధానాహారమైన ప్రదేశాలలో 8 అవున్సుల బియ్యం, నాలుగు అవున్సుల గోధుమలు ఇస్తారు.

గోధుమలు ఎక్కువగావాడే ప్రాంతాలలో 8 అవున్సుల గోధుమ, 4 అవున్సుల బియ్యం ఇస్తారు. లేక 10 అవున్సులు గోధుమ, 2 అవున్సులు బియ్యం ఇవ్వడం జరుగుతుంది.

నేడు ఉదయం సమావేశారంభంలో ప్రధానమంత్రి ముఖ్యమంత్రులకు స్వాగతం చెప్పారు. కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఉప్పలాధికారసంఘం సూచించిన నిర్ణయాలను వివరించారు.

3 లక్షలకు పైబడిన జనాభాగల నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్ అమలు జరపాలని ఉప్పలాధికారసంఘం చేసిన సిఫార్సును, ప్రస్తుతం అంతటి బాధ్యతను చేపట్టడం కష్టసాధ్యమని భావించి మారు చేశారు.

ఆహారమండలాల ప్రస్తుత ఏర్పాటు కొనసాగింపును మిగులు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమర్థించగా, తరుగురాష్ట్రాలవారు వ్యతిరేకించారు. తరుగు రాష్ట్రాలవారు, ధాన్యం రవాణాపై నిర్బంధాలు సడలించాలని కోరారు.

ఆరువారాల కాలానికి సరిపోయే నిల్వలు తమ అధీనంలో ఉన్నట్లుగా ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకొన్న పిమ్మటనే ప్రధాననగరాలలో రేషనింగ్ అమలును ప్రారంభించడం జరుగుతుంది.

రేషనింగ్ అమలుజరపడానికి సంవత్సరానికి తలసరి రెండువేల రూపాయల వంతున ఖర్చు అవుతుంది. కేంద్రప్రభుత్వం ఆ ఖర్చు భరిస్తుంది.

రేషనింగ్ ప్రధానదశను విజయవంతంగా నడుపడం అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ దశలో ఇబ్బంది లేర్పడితే తదుపరిదశల అమలు కూడా కుంటుపడుతుంది.

నేడు నిర్ణయించిన ఆహారవిధానం నాలుగవ ప్రణాళికాంతంవరకు అమలులో ఉండాలని ఉద్దేశించడం జరిగింది.

కాకినాడ-మద్రాసు ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్

అక్టోబర్‌నుంచి ప్రారంభం

మద్రాసు, ఆగస్టు 6 : "ప్రయాణికుల బండిలో రద్దీని తగ్గించే ప్రయత్నాలను కేంద్రమంత్రిత్వశాఖ చేస్తున్నదని" రైల్వే ఉపమంత్రి శ్రీ రామ్‌సుభాగ్‌సింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఆయన యింకా చెప్పారు : వచ్చే అక్టోబర్ నుంచి మద్రాసునుంచి మరి మూడు ఎక్స్‌ప్రెస్ రైలుబండ్లు అదనంగా వేయబడ్డాయి. ఒకటి మద్రాసు ఎగ్మూర్ స్టేషన్ నుంచి ట్రివేండ్రం వెళ్తుంది. మరొకటి మద్రాసు సెంట్రల్ నుంచి కాకినాడుకు వెళ్తుంది. మూడవది మద్రాస్ సెంట్రల్ నుంచి కొచ్చిన్‌కు వెళ్తుంది.

రైల్వే ఉపమంత్రి తిరువేణ్వేలి, ట్రివేండ్రంలో పర్యటించినతర్వాత యిక్కడకు వచ్చారు. నేటి మధ్యాహ్నమే ఢిల్లీకి బయలుదేరి వెళ్ళిపోయారు.

"మమ్మల్ని ముందు భారత రైల్వేలను విద్యుదీకరణం చేయడం, డీజిల్ యింజన్‌లను ప్రవేశపెట్టడమే ధ్యేయంగా పనిచేయనున్నాను" శ్రీ రామసుభాగ్‌సింగ్ అన్నారు. "కాని యీ కార్యక్రమం మరింత త్వరితం చేయడానికి వీలులేకపోతున్నది. అందుకు కారణం విదేశీమారక ద్రవ్యం కొరతయేనని కూడా ఆయన వివరించారు.

"అయితే చాలా ఆశాజనకమైన విషయం ఏమదంటే బనారస్‌లోని రైలుయింజన్ కర్మాగారంలో డీజిల్ యింజన్‌లు తయారవుతున్నాయి. సాలీనా 250 యింజన్‌లదాకా దీని ఉత్పత్తిశక్తిని పెంచవచ్చును."

చిత్తరంజన్ ఫ్యాక్టరీలో ఆవిరి యింజన్‌లు తయారుచేస్తారు. కాని అక్కడ యిప్పటికి గతవిడత 72 ఎలక్ట్రిక్ యింజన్‌లు చేయగలిగారు. ఈ సంఖ్యను ఏటా 150 మేరకు పెంచవచ్చును. ఇది మన ధ్యేయానికి చాలా దోహదకారి కాగలదు. అని రైల్వే ఉపమంత్రి ప్రకటించారు.

ధాన్యం నిల్వల పూచీపై బ్యాంకుల ఋణాలు

కొత్త నిర్బంధాలు అమలు

బొంబాయి ఆగస్టు 6 : గోధుమ, తదితర ఆహార ధాన్యాలు (బియ్యం, వరిధాన్యం మినహా), కొన్నిరకాల నూనె గింజలు, వస్త్రోత్పత్తి నిల్వల పూర్వపు వాణిజ్య బ్యాంకులు యిచ్చే ఋణాలపై నిర్బంధాలను రిజర్వుబ్యాంకు మరింత కట్టుదిట్టంగా చేసింది. మిల్లులను మంజూరు చేసేని మినహా, వస్త్ర నిల్వలపై పూర్వపు బ్యాంకులు ఇచ్చే ఋణాలపై కూడా కొత్తగా నిర్బంధాలను రిజర్వుబ్యాంకు విధించింది.

కృష్ణా జిల్లా ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి నిరాహారదీక్ష

విజయవాడ, ఆగస్టు 6 : అధికారులు తమ కోరికల నెరవేర్చనందుకు నిరాటంకపు ఫలితంగా నేడు సాయంకాలం ఇక్కడ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ డివిజనల్ కంట్రోలరు ఆఫీసుముందు కృష్ణాజిల్లా ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు నిరాహారదీక్ష ప్రారంభించారు. వారితోపాటు ఆర్గనైజింగు కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావు, ప్రాంతీయ వర్కుషాపుల ఉప కన్వీనరు శ్రీ శంకరరావుకూడా ఈ నిరాహారదీక్షలో పాల్గొన్నారు. దీక్ష ఈ రోజుకూడా కొనసాగుతుంది.



భారత ప్రధాని శ్రీ శాస్త్రి, ఆయన సతీమణి, మార్షల్ టిటో, ఆయన సతీమణి వాంఘూ రీలో ఎలెక్ట్రిక్ జండిపై సవారీ చేసిన దృశ్యం.

భాషా చట్టం సవరణపై మంత్రివర్గంలో విభేదాలు ?

న్యూఢిల్లీ, ఆగస్టు 6 :

భాషా చట్టం సవరణ సమస్యపై కేంద్రమంత్రివర్గ సభ్యుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చినట్లు తెలిసింది.

అధికారభాషా చట్టం సవరణకు సంబంధించిన ముసాయిదాను గురించి, అధికార తీర్మానాన్ని గురించి కేంద్రమంత్రి వర్గం నిన్న రెండు గంటలకు పైగా చర్చించింది.

ఇంకా కొన్ని అంశాలను పొందుపరచవలసి ఉన్నందువల్ల, ముసాయిదా బిల్లుకు తుదిరూపాన్ని ఇవ్వడం జరగలేదని, దేశీయాంగమంత్రి శ్రీ నందా, మంత్రివర్గ సమావేశానంతరం విలేకరులతో చెప్పారు.

మంత్రివర్గ సభ్యులలో అభిప్రాయ భేదాలు వచ్చినందు వల్లనే ముసాయిదా బిల్లును పూర్తిచేయడం జరగనిమాట వాస్తవమేనా అని విలేకరులు ప్రశ్నించగా శ్రీ నందా జవాబు చెప్పకుండా తప్పించుకొన్నారు.

శ్రీ నెహ్రూ హామీలకు చట్టబద్ధమైన ప్రతిపత్తిని కల్పించడానికే భాషా చట్టం సవరణ ముసాయిదా బిల్లు ఉద్దేశించబడినదని శ్రీ నందా చెప్పారు.

ఇకపోతే అధికార తీర్మానం, హిందీ, 13 ప్రాంతీయ భాషల అభివృద్ధికి సంబంధించినది. కాంగ్రెసు కార్యవర్గం తీర్మానానికి అనుగుణంగా ఇది రూపొందించబడినట్లు తెలుస్తున్నది.

సర్వీస్ కమిషన్ పరీక్షలను ప్రాంతీయ భాషలలో నిర్వహించే విషయమై యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివేదికకోసం కేంద్రం ఎదురు చూస్తున్నదని, శ్రీ నందా తెలిపారు.

యు. పి. శాసన సభలో ప్రతి పక్షాల వాకౌట్

రాష్ట్ర హోంమంత్రి ధోరణికి వ్యతిరేకంగా నినాదాలు

లక్నో, ఆగస్టు 6 : రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల శాఖామంత్రికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ ఉత్తర ప్రదేశ్ విధాన సభలోని ప్రతిపక్షం వారంతా 'వాకవుట్' చేశారు. హిట్లర్‌తరహా నియంతృత్వం అంతమొందాలి అని ప్రతిపక్షంవారు 'వాకవుట్' చేసేటప్పుడు నినాదాలుచేశారు.

కచ్ ఒప్పందానికి వ్యతిరేకంగా ఎస్. ఎస్.పి. పక్షం ఇటీవల నిర్వహించిన ప్రదర్శనల సందర్భంలో ఇటీవల అలహాబాద్‌లో జరిగిన సంఘటనలపైన యు.పి. రాష్ట్ర అంతరంగిక వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ శివ్‌ప్రసాద్‌గుప్తా సభలో ప్రకటన చేస్తూండగా ఈ 'వాకవుట్' జరిగింది.

రాష్ట్ర అంతరంగికవ్యవహారశాఖ మంత్రి చేసిన ప్రకటన పోలీసువారు సరితం కటనంగా వ్యవహరించడానికి తోడ్పడిందని విధాన సభలోని కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ జార్కుండేరాయ్ సభనుంచి నిష్క్రమిస్తూ అన్నారు

కలకత్తా, ఆగస్టు 6 : నాగభూమి శాంతి చర్చలు సెప్టెంబర్‌లో పునఃప్రారంభం కాగల అవకాశాలు ఉన్నట్లు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నేడిక్కడ ప్రకటించారు.

మొదటి గ్రేడ్ హిందీ పండితులు

మల్టీపర్పస్ స్కూళ్ళలో ఒకరి నైనానియమించడానికిసంకల్పం

హైదరాబాద్, ఆగస్టు 6 : పనిభారంతో నిమిత్తం లేకుండా, రాష్ట్రంలోని సమస్త మైన హయ్యర్ సెకెండరీ, మల్టీపర్పస్ పాఠశాలలో మొదటిగ్రేడు హిందీపండితుని ఒకరినైనా నియమించడానికి సంకల్పించినదని, విద్యాశాఖమంత్రి నేడు శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

ఇందుకు కేంద్ర ప్రభుత్వం హిందీ మారుపాళ్లు సహాయాన్ని అందజేస్తున్నందువల్ల, ఈ విషయమై కేంద్రానికి వ్రాశామని, వారి జవాబుకోసం ఎదురు చూస్తున్నామని ఆయన చెప్పారు.

శ్రీ ఎస్. పి. రామకృష్ణన్

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : ఇటీవల వరకూ అంటువ్యాధుల నివారణ జాతీయసంస్థ (ఢిల్లీ)లో డైరెక్టరుగా వున్న డాక్టర్ ఎస్. పి. రామకృష్ణన్‌ను అగ్నేసియాలో సమితి ఆరోగ్య సంస్థకు చెందిన ప్రాంతీయ కార్యాలయంలోని వైద్యశాఖలో అసిస్టెంటు డైరెక్టరుగా నియమించారు.

ఆకాశవాణిలో రైతుల కార్యక్రమాలు

త్వరలో ప్రారంభం

వారణాసి, ఆగస్టు 6 : ఆకాశవాణిలో కొత్తగావ్యవసాయదారుల కార్యక్రమం ఒక దానిని ప్రవేశపెడుతున్నారు.

ఆధికోత్పత్తి గురించి, పంటలను క్రిమికీటకాలనుండి రక్షించుకొనటం గురించి ఈ కార్యక్రమంద్వారా వ్యవసాయదారులకు బోధించటం జరుగుతుందని కేంద్ర రేడియో సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ పట్టాభి రాజన్ నేడు పత్రికా విలేకరులతో అన్నారు.

ధాన్య సేకరణలో ప్రభుత్వం యిచ్చే ధరల గురించికూడా ఈ కార్యక్రమంలో ప్రసారము చేయబడుతాయి. దేశములో టెలివిజన్ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలంటే విదేశసహాయం అవసరమని ఈ విషయం పరిశీలనలో ఉన్నదని ఆయన అన్నారు. కాన్పూర్, నారణాసితోబాటు అనేక నగరాలలో టెలివిజన్ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతాయని ఆయన అన్నారు.

బందన్‌కల్‌లో పోలీసుల అత్యాచారం

హైదరాబాదు, ఆగస్టు 6 : కరీంనగర్ జిల్లా సిరిసిల్లా తాలూకాలోని బందన్‌కల్ గ్రామంలో ఇద్దరు పోలీసులు అత్యాచారాలకు ఒడిగట్టారన్న విషయాన్ని రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ నేడు శాసన సభలో ఒప్పుకొన్నారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి ప్రతిపాదించిన సవరణ తీర్మానంపై మంత్రి ఒక ప్రకటన చేస్తూ, బందన్‌కల్ పోలీసులపై సభ్యుడు ఆరోగ్య సంస్థకు చెందిన ప్రాంతీయ కార్యాలయంలోని వైద్యశాఖలో అసిస్టెంటు డైరెక్టరుగా నియమించారు.

యు. పి. శాసన సభలో ప్రతి పక్షాల వాకౌట్

రాష్ట్ర హోంమంత్రి ధోరణికి వ్యతిరేకంగా నినాదాలు

లక్నో, ఆగస్టు 6 : రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల శాఖామంత్రికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ ఉత్తర ప్రదేశ్ విధాన సభలోని ప్రతిపక్షం వారంతా 'వాకవుట్' చేశారు. హిట్లర్‌తరహా నియంతృత్వం అంతమొందాలి అని ప్రతిపక్షంవారు 'వాకవుట్' చేసేటప్పుడు నినాదాలుచేశారు.

కచ్ ఒప్పందానికి వ్యతిరేకంగా ఎస్. ఎస్.పి. పక్షం ఇటీవల నిర్వహించిన ప్రదర్శనల సందర్భంలో ఇటీవల అలహాబాద్‌లో జరిగిన సంఘటనలపైన యు.పి. రాష్ట్ర అంతరంగిక వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ శివ్‌ప్రసాద్‌గుప్తా సభలో ప్రకటన చేస్తూండగా ఈ 'వాకవుట్' జరిగింది.

రాష్ట్ర అంతరంగికవ్యవహారశాఖ మంత్రి చేసిన ప్రకటన పోలీసువారు సరితం కటనంగా వ్యవహరించడానికి తోడ్పడిందని విధాన సభలోని కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ జార్కుండేరాయ్ సభనుంచి నిష్క్రమిస్తూ అన్నారు

ఎగుమతి వాణిజ్యానికి తక్కువవడ్డీపై పెట్టుబడి

వచ్చే బడ్జెట్‌లోగా ప్రభుత్వం నిర్ణయం గైకొంటుందని మనూభాయ్‌షా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : ఎగుమతులను ఇతోధికంగా పెట్టుబడిపెట్టేనిమిత్తం వడ్డీ రేటును తగ్గించే విషయమై వచ్చేబడ్జెట్‌లోగా ప్రభుత్వం నిర్ణయం గైకొంటుందని కేంద్ర వాణిజ్యశాఖామంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడు ప్రకటించారు.

భారత ఎగుమతి వాణిజ్యంపై గోష్ఠిని ప్రారంభిస్తూ, విదేశాలకు తమ ఉత్పత్తులను ఎగుమతిచేసేవారికి ఋణసదుపాయాలను తగ్గించడం ప్రభుత్వ అభిమతం కాదని శ్రీ షా అన్నారు. "వచ్చే బడ్జెట్‌లోగా వడ్డీరేటు తగ్గిస్తాము" అని ఆయన వాగ్దానం చేశారు.

ఎగుమతులు పెంపుదలకు ఏకాగ్రదృష్టి జరపవలసిందని ఉత్పత్తిదారులను, వ్యాపారస్తులకు విజ్ఞప్తిచేశారు. రానున్న 8, 9 నెలలలో ఎగుమతులను పెంపొందించాలని ఆయన అన్నారు.

ఇతర దేశాలు, ప్రత్యేకించి పాకిస్తాన్ కన్నా మన విదేశ వాణిజ్యం తక్కువగా ఉన్నదనీ, మన ఆర్థికవ్యవస్థకన్నా, వారి ఆర్థిక పరిస్థితే మెరుగుగా ఉన్నదని వాదించే సంశయాత్ములుండటం శోచనీయమని ఆయన అన్నారు.

భారతదేశం పారిశ్రామికాభివృద్ధి సాధనకు ఆధునిక యంత్రాలను, పరికరాలను విరివిగా దిగుమతి చేసుకొంటూ ఉండటంవల్ల మారక ద్రవ్యంఖర్చు అధికమైనదనీ, ఆఫ్రికాదేశాలు, మన పొరుగుదేశా లన్నిటికన్నా మన అభివృద్ధి అధికమని ఆయన అన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న సాయంత్రం ఉప రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌ను కలుసుకున్నారు.

జనరల్ కరియప్ప

(1 వ పేజీ తరువాయి)

న్యాయంలో గల వ్యాఖ్యలు సభా గౌరవ మర్యాదలను భంగపరచాయని తీర్మానం పేర్కొన్నది.

పార్లమెంటుసభ్యులను కుక్కలతో పోల్చటం తీవ్రమైన విషయమనీ, ఆ వ్యాసం వ్రాసిన జనరలు కరియప్ప, అందులోని వ్యాఖ్యల ప్రచురణకు అనుమతించిన ముఖ్యసంపాదకుడు, ప్రచురణకర్త సభాధిక్కారణ నేరం చేసిన వారయ్యారని కూడా తీర్మానం తెలియజేసింది.

రెండవ తీర్మానాన్ని కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, నేషనల్ డెమోక్రాట్‌లనాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం, మరో ఏడుగురు కమ్యూనిస్టులు, ఇద్దరు స్వతంత్రసభ్యులు సమిష్టిగా ప్రతిపాదించారు. పైవ్యాసంలోని వ్యాఖ్యలు సభా కార్య కలాపాలను చిమరిస్తున్నాయనీ, తత్ఫలితంగా సభా గౌరవ మర్యాదలకు హాని వాటిల్లినదనీ, తీర్మానం పేర్కొన్నది. ఈ పదాలు సభవారి హక్కులను భంగపరుస్తున్నట్లు స్పష్టమవుతోంద కూడా అది వివరించింది.

సభా కార్యకలాపాలను అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో జనరల్ కరియప్ప ఈ పదాలను బుద్ధిపూర్వకంగా ప్రయోగించారని కూడా తీర్మానం పేర్కొన్నది.

ఈ తీర్మానాలను హక్కుల సంఘానికి సంప్రదించవలసిందిగా ప్రతిపాదకులు సభాపతిని కోరారు. వీటిని ఆమోదించే సమస్యపై చర్చను సభాపతి రేపటికి వాయిదా వేశారు.

6810 పంచాయతీలకు 57 సమితులకు బహుమతులు

శాసనసభలో మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5 : 1963—64 సం.నిడిగాను ఆంధ్రా, తెలంగాణా ప్రాంతాలకు చెందిన (1) కృష్ణా జిల్లాలోని గన్నవరం పంచాయతీసమితి, (2) కమ్మంజిల్లాలోని కల్లూరు పంచాయతీ సమితి, ఉత్తమమైనవిగా రాష్ట్రస్థాయిలో ఎన్నుకోబడినవని, పంచాయతీరాజశాఖామంత్రి శ్రీ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య శ్రీయుతులు పి. సి. సత్యన్నారాయణరాజు, ఎం. పిచ్చయ్యలకు సమాధానంగా చెప్పారు.

జిల్లాస్థాయిలో ఉన్నతమైనవిగా ఎన్నుకోబడిన యిరవై సమితులను ఆయన ప్రకటించారు.

మరొక ప్రశ్నకు సమాధానంగా మంత్రి 6,810 గ్రామాల పంచాయతీలు, 57 పంచాయతీ సమితులు, సగటు బహుమతులు పొందేటందుకు అర్హతపొందాయని, వాటిలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయని చెప్పారు.

3 వేలకన్నా తక్కువ జనాభాగల పై పంచాయతీలను, 5 వేల వరకు జనాభా తక్కువ జనాభాగల గ్రామాలను ఒక్కొక్కదానికి 2,500 రూ.లు, పంచాయతీసమితుల ఒక్కొక్కదానికి 25 వేల వంతున యివ్వబడ్డాయి. ఈ మొత్తాలలో 1/3 భాగం చొప్పున మార్చి 31 వ తేదీ 1965 లోగానే ఆ యా గ్రామాలకు యివ్వాలని, తదుపరి, పై సంవత్సరం యివ్వాలని ఉత్తర్వులు జారీ అయినాయి. ఈ మొత్తం 70 లక్షల మేరకు చేరింది.

మెట్టప్రదేశాలలో పూర్తిహామీగల తహసీల్దార్ "అప్‌గ్రేడు"చేయడానికి ప్రతిపాదన వున్నదనీ, యీ విషయంలో రెవిన్యూబోర్డు అభిప్రాయానికై వేచిచూడటం జరుగుతున్నదని, రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నేడు ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

సహకారశాఖ మంత్రి శ్రీ టి. రామస్వామి, శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నలకు సమాధానమిస్తూ, 2,212 ఖాయమైన ఉద్యోగాలు సహకారశాఖలో వున్నాయని, వాటికి సీనియారిటీ నిర్ణయ సూత్రాలు రూపొందించనున్నట్లు చెప్పారు.

1—11—1965 తర్వాత ముగ్గురు సీనియర్ ఇన్‌స్పెక్టర్‌లు, ఇద్దరు జూనియర్ యిన్‌స్పెక్టర్‌లు పదవీవిరమణ పొందారని, వారు ఏ వర్గంక్రింద ఖాయం కాలేదని కూడ మంత్రి చెప్పారు. ఇంకా అర్హతగల అభ్యర్థులు ఖాయంకానివారు రిటైర్ అయిన వారితోసైతంగా వున్నారనీ, వారికి ఏదో ఒక వర్గంక్రింద "ఖాయం" అయ్యే అవకాశాలు వస్తాయని ఆయన వివరించారు. పోలీ రిటైరైపోయిన వారితో ఏ వర్గంక్రింద, ఖాయంగాకుండా సింథస్ అవకాశాలు పోగొట్టుకొన్నవారి విషయంలో ఏదైనా చేయటానికి ప్రభుత్వం నిబంధనల సడలింపు గురించి యోచించవలసివుంటుందనిమంత్రిపేర్కొన్నారు

ఆయన యింకా యీ వివరాలు చెప్పారు : ఆర్వల్లి బహుళార్థక సహకార సంఘంలోని అక్రమాలపై శ్రీ జి. వరహాలరెడ్డి పిటిషన్‌ను పురస్కరించుకుని, దర్యాప్తు జరిగిందనీ, అయితే యిది 51 సెక్షన్‌క్రింద జరిగిన చట్టబద్ధమైన దర్యాప్తు కాదుగనుక, బీనామీ అప్పులు యిచ్చినదీ లేనిదీ నిర్ణయింపబడలేదనీ అన్నారు.

ఈ సొసైటీ అప్పులు యివ్వడం విషయంలో చాలా అక్రమాలున్నాయనీ, 40 వేల రూ.ల మేరకు బీనామీ అప్పులు యివ్వబడినట్లు అనుకుంటున్నప్పటికీ చట్టబద్ధమైన విచారణ జరిగితేగాని, ఆ సంఘం ఆధ్వర్యంలోని వ్యక్తులు ఎవరు గనుక యింతవరకూ అటినిపై ఎట్టిచర్య తీసుకోడం జరగలేదనీ ఆయన వెల్లడిచేశారు.

అయితే తక్షణ చర్యలకై సహకారశాఖ రిజిస్ట్రార్‌ద్వారా డిప్యూటీ రిజిస్ట్రార్‌కు ప్రత్యేక ఉత్తర్వులు చేయబడ్డాయనిగూడా ఆయన చెప్పారు.

తెల్ల వెంట్రుకలుండవు

పెరగడం మాకు ఇష్టంలేదు. కానీ "మా కేష్ టోనిక్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వానిని నల్లగా మార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకువ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు 10/-

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Ga.a)

IOBలో, ఇప్పుడు పిక్సెడ్ డెపాజిట్‌ల మీద సాలీనా

7 3/8 % వరకూ

మీకు లాభం ఉంటుంది

మీ అదా మొత్తాలన్నిటినీ తెచ్చుకొని ఎన్నడూ మీరు అనుకోనంత అత్యధికమైన వడ్డీని గిట్టించుకోండి

మీ IOB ఏజెంట్ ఇతర వివరాలన్నీ వివరిస్తారు

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు : 151 మౌంట్‌రోడ్డు, మద్రాసు-2

భారతదేశంలో 1000కి పైగా ప్రతి ముఖ్యపట్టణంలోను బ్రాంచీలున్నాయి

M.Ct. ముత్తయ్య చెట్టియార్ — K.M. నంజప్ప జనరల్ మేనేజరు

INT/IOB/316

మీ సమీపమందలి ఐ. ఒ. బి. బ్రాంచి :— విజయవాడ—మున్సిపల్ ఆఫీసు రోడ్, పోస్టుబాక్సు నెం. 325, నెం. 27—6—32, ప్రకాశం రోడ్, గవర్నర్ పేట, విజయవాడ—2. గుంటూరు : 'ఇండియన్ ఛాంబర్ ఆఫ్‌కామర్సు బిల్డింగ్', మెయిన్ ట్రంక్‌రోడ్; మచిలీపట్నం: 22/391, జగన్నాథపురం; కాకినాడ: 14/28—1—7B, సుభాన్ షాప్; రాజమండ్రి: 15—218, మెయిన్‌రోడ్. నెల్లూరు: 14/286, ట్రంక్‌రోడ్ ; హైదరాబాద్ : 5—1—743, బ్యాంక్ స్ట్రీట్, సుల్తాన్‌బజార్.



నమ్మకమైన ఆయుర్వేద సిద్ధ, యునాని మందులకు

ఇండియన్ మెడికల్ ప్రొడక్షనర్స్ — కో ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ లిమిటెడ్

అడయార్, మద్రాసు-20 స్థాపితం 1944

నెం, 19, వైశ్య హాస్టల్ బిల్డింగ్స్, కాచిగూడా స్టేషన్‌రోడ్, హైదరాబాద్—27. * 20/320 పెద్దిబొట్లవారి వీధి, గవర్నరుపేట, విజయవాడ—2 యందు గల మా ఆఫీసులయందును, * ప్రముఖ కెమిస్టులు, డ్రగ్గిస్టులందరివద్దను లభించును.

FOS. IPI 497 TE



కాలమునకు తగినట్టు నడుచుకొని... మీ అందమునకు సరికొత్త ప్రపంచాన్ని సృష్టించుకొనుటకు వీనినే వాడండి

ఆఫ్‌ఘన్ స్నో

అందమునకు సాధనములు

ఇ. ఎస్. పటన్‌వాలా - బొంబాయి - 11.

విశాఖ జిల్లాకు కాయ గూరల కొరత తీర్చే పథకం

ప్రభుత్వ ప్రోత్సాహంతో రెండువేల ఎకరాల భూమిలో తోటల పెంపకం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, ఆగస్టు 6 : దిన దినమూ, ఈ పట్టణంలో పెరిగి పోతున్న జన సంఖ్య రీత్యా, ఆంధ్ర ప్రభుత్వము, జనాభికమంత టికీ, కూరలూ, పళ్లూ సమృద్ధిగా వర ఫరా జరిగేటందుకు రెండువేల ఎకరములలో కూరలు పండించే అవకాశము కలిగించే పథకమును మంజూరు చేసింది. ఈ పంట అంతా పండించే ప్రయత్నము విశాఖపట్టణము చుట్టుపట్ల జరుగుతుంది. అప్పుడే పెందుర్తి, సబ్బవరమూ, భీమునిపట్టం, కశింకోట పంచాయతీ సమితులలో స్థానిక అధికారులు ఈ పథకము అమలు మొదలు పెట్టారు. అయితే అమ్ముమునే పనుపాయ ములూ, మార్కెటింగ్ పనుపాయములు, ఈ పథకములో లేవు కనుక, కొన్ని కొన్ని కేంద్రములలో, పీటిని నిర్వహిస్తే, అక్కడ నుంచి, విశాఖపట్టణం తీసుకు వచ్చి మత్స్య పారిశ్రామిక శాఖ వారి కోల్డ్ స్టోరేజీలో జాగ్రత్త పరిచి అమ్మేందుకు ఏర్పాటు చేశారు.

ఎకరమునకు 3 టన్నుల కూరలు పండు తాయనీ, మొత్తం పంట 6000 టన్నులు అవుతుందనీ అంచనాలు వేశారు. అయితే పట్టణమునకు మొత్తం మీద 8000 టన్నులు కావాలి. అయితే, 3000 మిగ తములో కూరలు పండిస్తున్నారు రైతులు వారి స్వంత బాధ్యత మీదను. ఇది ఎలా ఉందగా, తూర్పు గోదావరి జిల్లా నుంచీ, శ్రీకాకుళం నుంచీ కూరలు వస్తున్నాయి.

కూరల పంట అభివృద్ధి చేస్తే, ప్పుడు కనబడుతున్న కూరలలోటు ఇక ముందు ఉండదు.

కూరలు పండించేందుకు రైతులను ప్రోత్సహించుటకుఎరువులు, క్రిమికీటకములను చంపే మందులూ, ఎలక్ట్రిక్ మోటారులు చాలా లాభ పాటిగానూ, తక్కువ ధరకు ఇవ్వటమునకు కలెక్టరు అవకాశములు చర్చించారు.

జిల్లా కలెక్టరు శ్రీ అబీద్ హుస్సేన్, చాలా మంది రైతులను సమావేశ పరచి, ప్రోత్సాహ పరిచారు. వాళ్లూ కావలసినంత సమృద్ధిగా కూరకాయలు పండించి అంద చేస్తామన్నారు. అయితే వచ్చిన కూరలను ఎలా పంపాలనేదే సమస్య మిగిలింది.

స్త్రీల సాంఘికాభివృద్ధికి తోడ్పడుతున్న గృహిణులను శ్రీ అబీద్‌హుస్సేను సమావేశ పరచి వారి అభిప్రాయములను కూడా సేకరించారు.

మధ్య తరగతి, ఆక్రింది తరగతి — ప్రభుత్వ సమాస్త్రాలన్, వారికీ, ఈ కూర కాయలు సక్రమంగా అందేటట్టు చెయ్యాలి లనే అభిప్రాయం ఈ సమావేశంలో అంగీకరించారు.

అయితే ఇంత పథకమునూ ఒకటే ముప్పు ఉంది. అది స్వప్రపాయ శాఖవారు కనబరుస్తున్న నిర్లక్ష్యమూ— రైతులు ఎంత మొర పెట్టుకున్నా వారికి దయ కలగక పోవటం, ఈ జిల్లాలో ఉత్సాహంలు అందరికీ అనుభవమే.

ఈ సందర్భంలో జిల్లా కలెక్టరు వ్యవసాయ శాఖను వ్యవస్థాపన నడవలో పెట్టి కలిగితే అటు ప్రభుత్వ ఆశయమూ, ఇటు కలెక్టరు ఉత్సాహమూ పరిస్తాయి.



అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ ఈ నెల 2 వ తేదీన న్యూఢిల్లీలోని ఇంపీరియల్ హోటల్‌లో పత్రికా ప్రతినిధులతో ముచ్చటించినప్పటి ఫోటో.

ఎన్.జి.వోల సమస్యపై అసెంబ్లీలో మీమాంస

(1 వ పేజీ తరువాయి)

ఒక నివేదికను సభవారికి అందజేయడానికి నేను సిద్ధంగానే ఉన్నాను. సభాపతి దానిని పరిశీలించిన పిమ్మట ఎందులో ఏవైనా లోపాలు వున్నట్లయితే, సభవారి ముందు దానిని ఉంచాలో అవసరము లేదో అయనే నిర్ణయిస్తారు.

ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి : ఈ విషయం చేయుము మాట్లాడుతూ, తాత్కాలిక నివేదికను సభవారి ముందుంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని చెప్పారు. వేతన నిర్ణాయక సంఘంతో జరిపిన సమావేశంలో ఆమోదయోగ్యమైన నిర్ణయమేదీ తీసుకోలేదని, అర్థికశాఖ కార్యదర్శి, అధికారులు ప్రభుత్వం తరపున ఆ సమావేశంలో పాల్గొన్నారని, ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకొనడం మాత్రమే జరిగిందని ఆయన తెలియజేశారు.

శ్రీ పిల్లలమర్రి : రాష్ట్రప్రభుత్వోద్యోగులుకూడా కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా 1965 మే ఒకటినుంచి కరువు భత్యాన్ని పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని చర్చల సమయంలో అర్థికశాఖ కార్యదర్శి ప్రకటించినమాట వాస్తవమేనా? తాత్కాలిక సహాయాన్ని ప్రకటించిన సమయంలో ప్రభుత్వం ఈ హామీని విస్మరించిన విషయంకూడా నిజమేనా?

అర్థికమంత్రి : అర్థికశాఖ కార్యదర్శి సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన వివిధ సమస్యలపై తన అభిప్రాయాన్ని మాత్రమే వ్యక్తం చేస్తారు. అంతే కాని తనకు తానుగా నిర్దిష్టమైన హామీని ఇవ్వరు. ఆ సమావేశం ఎలాంటి సంప్రదింపులకు ఉద్దేశించినదికాదు. ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకొనడం కోసమే దానిని ఏర్పాటుచేయడం జరిగింది. వేతన నిర్ణాయక సంఘం అనేట తన పరిశీలనకు నివేదించిన విషయంపై ఒక నిర్ణయానికి వచ్చే సర్వ సమర్థమైన సంస్థ. అందుచేత అది అందజేసే నివేదికను మాత్రమే ప్రభుత్వము పరిశీలిస్తుంది. అయితే లనాటి సమావేశములో అర్థిక కార్యదర్శి ఏమిచెప్పినదీ ఈ క్షణంలో నాకు తెలియదు. తాత్కాలిక నివేదిక ప్రతిని శాసనసభ్యులకు సమర్పించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. సభాపతి దానిని పరిశీలించి దానిని సభవారి ముందు ఉంచవచ్చునో లేదో నిర్ణయించవలసిందిగా కోరుతున్నాను.

సభాపతి : నివేదికను కూలంకషంగా పరిశీలించిన తర్వాత దానిని సభవారి ముందు ఉంచవచ్చునో లేదో అన్న విషయంపై నా నిర్ణయాన్ని ప్రకటిస్తాను.

శ్రీ తెన్నేటి : పార్లమెంటరీ సంప్రదాయాలకు ఈ పద్ధతి ప్రమాదాన్ని సూచిస్తున్నది. అదుపులేని చర్చలో సభాపతి జోక్యం చేసుకొనేటట్లు చేయడానికి ప్రభుత్వం యత్నించడం ప్రజాస్వామ్య అభివృద్ధికి దోహదం కల్గించడానికి అనుమతించరాదు.

సభాపతి : అయితే ఆ నివేదికను సభవారి ముందు ఉంచవచ్చునో లేదో ప్రభుత్వమే ఒక నిర్ణయాన్ని తీసుకొనవలసి ఉంది.

వ్యవసాయశాఖామంత్రి : నివేదికను సభవారి ముందు సభవారికి అందజేస్తాము.

"సర్వోదయ" బ్రాండ్
పోరిధీన్
ప్లాస్టిక్ సందులనే వాడండి
చదరపు చేతులుకూడా
సర్వోదయ ప్లాస్టిక్స్

లోలిటా
కాథరిడైన్
హెయిర్ టానిక్
* విశిష్టంగా పరిఢవిల్లేది.
* పొందాగా జుత్తును పెంచ తుంది.
* జుత్తు పట్టుకుచ్చులాగా పెత్తగా వుండి వెలిసేటట్టు చేస్తుంది.
* ఏమాత్రం జిడ్డు వుండదు.
* పెంట్రుకల పెరుగుదలను వృద్ధిచేయును.
అందంగా పెరుగుదలకు
14-5-6/2, ఆంధ్రరత్నరోడ్, హనుమాన్ పేట, గాంధీనగరం, విజయవాడ.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

బి. టెక్ డిగ్రీ పరీక్ష ఫలితాలు

వాల్తేరు, ఆగస్టు 6 : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన ఈ సంవత్సరం మే మాసంలో జరిగిన బి. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) పరీక్షలో దిగువ పెంబర్లు గల విద్యార్థులు కృతార్థులయ్యారు.

బి. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్)

డిగ్రీ పరీక్ష

ప్రతిభతో మొదటి తరగతి : ఐదవ సంవత్సరాంతాలవి— నైనల్ : 236 239 240 252.

మొదటి తరగతి : 228 229 234 241 244 247 250 251 254 257.

రెండవ తరగతి 226 227 233 237 242 243 245 248 253 255 256 258.

థియోరీ ఇన్‌క్లూడింగ్ సెమినర్స్ ఫ్లూయిడ్ ఫ్లో, హీట్ ట్రాన్స్‌ఫరీలలో ఉత్తీర్ణులు : 235 238 246 249.

డిఫ్యూజన్ ఆపరేషన్స్‌లో ఉత్తీర్ణులు : 232 235 246 249 259.

అప్లయిడ్ థర్మో డైనమిక్స్ అండ్ కైనటిక్స్‌లో ఉత్తీర్ణులు : 232 235 238 246 249 259.

ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ ప్లాంట్ డిజైన్‌లో ఉత్తీర్ణులు : 232 235 249 259

యూజ్ ప్రాసెస్ ఇన్ ఆర్గానిక్ సింథసిస్‌లో ఉత్తీర్ణులు : 232 259

మ్యాక్లినరీ మెటీరియల్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులు : 232 235 246 249 259

ఇన్లండ్ మేథమెటిక్స్‌లో ఉత్తీర్ణులు : 232 235 238 246 249 259

కెమికల్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులు : 232 235 238 246 249 259

డిజైన్ క్లాస్ వర్క్స్‌లో ఉత్తీర్ణు : 232 235 238 246 249 259

మౌఖిక పరీక్షలో ఉత్తీర్ణులు : 232 235 238 246 249 259

హౌస్ పేపర్‌లో ఉత్తీర్ణులు : 232 235 238 246 249 259

ప్రాక్టికల్ ట్రైనింగ్ రిపోర్టులో ఉత్తీర్ణులు : 232 235 238 246 249 259

రెసిడెన్సీలోని స్త్రీ కళాశాల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 6 : హైదరాబాదు రెసిడెన్సీలో గం స్త్రీల కళాశాలను ప్రత్యేకగిరి కొఠి తరలించడం జరుగదని శాసన మండలిలో ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ఈ కళాశాలను ప్రత్యేకగిరి కొఠి తరలించాలనే ప్రతిపాదన ఉన్నదనే విషయాన్ని శ్రీ ఎన్. మాలకొండారెడ్డి ప్రతిపాదించిన సవరణ తీర్మానంపై ప్రసంగిస్తూ ముఖ్య మంత్రి ఈ ప్రకటన చేశారు. ప్రత్యేకగిరి కొఠిలో ఒక వైద్యాలయం ఉన్నది.

రెసిడెన్సీలో వైద్యాలయం ఏర్పాటు చేస్తే అది వైద్య కళాశాలకు దగ్గరగా ఉంటుందని కొందరు భావిస్తున్నారని అది కేవలం భావన మాత్రమేనని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ విషయంలో సభ్యులు ఆందోళన పడవలదని కళాశాల మార్చ బడదని ముఖ్య మంత్రి అన్నారు.

నాల్గవ ప్రణాళికలో 'ఎగుమతుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి'

వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల పెంపుదలకు కృషిచేయాలని డాక్టర్ రావుసూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 6 :

నాల్గవ ప్రణాళికలో వ్యవసాయం, కుటుంబనియంత్రణలవలె ఎగుమతుల అభివృద్ధికికూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలని విదేశ వాణిజ్యం భారతీయసంస్థ అధ్యక్షుడు, ప్రణాళికా సంఘం సభ్యుడు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు పేర్కొన్నారు.

వాస్తవానికి ఎగుమతుల అభివృద్ధిని వ్యవసాయంతోపాటు అత్యవసరమైనదిగా గుర్తించాలన్నారు.

విదేశ వాణిజ్యం భారతీయ సంస్థ ప్రథమ వార్షిక సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం దేశం మునెన్నడూ లేనంత ఎక్కువ విదేశీ మారక ద్రవ్యం ఇబ్బందులను లోనయి ఉన్నదన్నారు.

విదేశీ ఋణాలు, విదేశీ పెట్టుబడులు, దిగుమతులలో ఆదా, దిగుమతులు చేసుకోవలసిన వస్తువులకు బదులూ స్వదేశంలో వాటిని వాడడం కొంత వరకు ఈ చిక్కులను తగ్గించగలవని, అయితే మన ఎగుమతులను విస్తరించ చేయడమే దానికి శాశ్వత పరిష్కారమని అన్నారు.

దిగుమతి చేసుకొన్న వస్తువుల వెల చెల్లించడానికే కాకుండా, చౌక ధరకు దిగుమతులు లభించడానికి, మన ఇష్టం వచ్చిన చోట మంచి కొనుగోలు చేసికొనడానికి కూడా విదేశీ మారక ద్రవ్యం సంపాదించుకొనేందుకై ఎగుమతులు పెంపొందించాలని ఆయన అన్నారు.

విదేశీ సహాయం ఎగుమతులకు ప్రత్యామ్నాయం కాబోదనీ, ఎగుమతులకు గట్టి ప్రాతిపదిక లేనిదే దేశం పారిశ్రామికంగానూ వ్యవసాయరంగాను తన లక్ష్యాలను సాధించే అవకాశం కాని, సత్వరంగా స్వయం సమృద్ధి సాధించే అవకాశం కాని లేదని డాక్టర్ రావు అన్నారు.

విదేశీ మారక ద్రవ్యం బాగ సంపాదించాలంటె దేశంలో వినియోగం కొంత తగ్గించవలసిన అవసరమని ఆయన చెప్పారు.

కొన్ని వస్తువుల విషయంలో మనం ఎప్పుడూ కొరత ఎదుర్కొంటూనే ఉంటామనీ, అయితే ఎగుమతుల ప్రాధాన్యం దృష్ట్యా ఎగుమతి లక్ష్యాల సాధనకై కొరత నెదుర్కొని కొంత భాగం ఎగుమతులకు కేటాయించడానికి దేశం సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

ఎగుమతులలో మూడింట రెండు వంతులు ప్రత్యక్షంగాకాని, పరోక్షంగా కాని వ్యవసాయంపై ఆధారపడి ఉన్నందువల్ల, ఎగుమతుల లక్ష్యాల సాధనకు ముఖ్యమైనది వ్యవసాయాభివృద్ధి అని ఆయన అన్నారు.

నాల్గవ ప్రణాళికలో ప్రధానమైన ఆహార పంటలు వాణిజ్య పంటలు రెంటికీ కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

ప్రణాళికా సంఘం, వాణిజ్య మంత్రిత్వ శాఖ కలసి ఎగుమతి విధానంపై ముసాయిదా ప్రకటనను రూపొందిస్తున్నవని, దీనిలో నాల్గవ ప్రణాళికలో ఎగుమతి కార్యక్రమం స్పష్టంగా పేర్కొన బడడమే కాకుండా, ఎగుమతి లక్ష్యం సాధనకు అమలు జరపవలసిన వివిధ కార్యక్రమాలను సూచిస్తుందని ఆయన అన్నారు.

నాల్గవ ప్రణాళికలో ఎగుమతి లక్ష్యం 5100 కోట్ల రూపాయలుగా నిర్ణయించబడిందని అంటె ప్రస్తుతం సాలుకు 835 కోట్ల నుంచి 1020 కోట్ల వరకు జరుగుతున్న ఎగుమతి స్థాయి పెంచడం జరుగుతుందని ఆయన తెల్పారు.

వ్యవసాయోత్పత్తి పెంపు దలకు అన్ని విధాల కృషి చేయడంతోపాటు పారిశ్రామిక ఉత్పత్తి విస్తరణలో అడ్డం కూడా తొలగించాలని ఆయన చెప్పారు.

336 దేవాలయాల పునరుద్ధరణ: ముఖ్యమంత్రి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 6 : రాష్ట్రంలో మొత్తం మీద 336 దేవాలయాలను పునరుద్ధరించటం జరుగుతోందనీ, ఇందుకు ప్రభుత్వం ఎలాంటి సహాయం చెయ్యలేదనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసన మండలిలో శ్రీ కూర్మాచార్యులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పోచంపాడు, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల అమలుకు పూనుకుని, వాటిని కేంద్ర పథకాలుగా నాలుగవ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందనీ, అయితే దీని వ్యయసాధ్యం ఇంకా తేలలేదనీ ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

శ్రీ విజయరామరాజు అడిగిన ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ, అనంతపూర్, కడప, కర్నూలు జిల్లాలలో ఉపాధ్యాయుల సంక్షేమ సంఘాలు ఏర్పాటు కాలేదని తెల్పారు. అయితే 1964 ఆగస్టు మాసంలో జారీ అయిన ఉత్తర్వు ప్రకారం ఏర్పాటైన జిల్లా సమిష్టి సిబ్బంది మండలులు మాత్రం అక్కడ ఉన్నాయన్నారు.

ప్రభుత్వ నిర్వహణ క్రిందకు వచ్చిన కళాశాలల సిబ్బంది ప్రమోషన్‌కు సంబంధించి తెలంగాణా ప్రాంతాన్ని ప్రత్యేక విభాగంగా పరిగణించటంలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ హీరాలాల్ మోరియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రత్యేక నిబంధనలలోని 3 వ నిబంధన తాలూకు (జి) ఉప నిబంధనను సవరించరాదని విద్యాశాఖ ఇటీవలే నిర్ణయించిందని ఆయన తెలియజేశారు.

ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, లోకలు లైబ్రరీ అథారిటీకి సంబంధించి లైబ్రరీ సర్వీస్‌ను ప్రభుత్వం ఏర్పాటు చెయ్యలేదని తెల్పారు.

బందిపోట్ల నివారణ

బీహార్ నేపాల్‌లచే ఉమ్మడి చర్యలు

కాట్మండూ, ఆగస్టు 6 : బీహారు, నేపాలు సరిహద్దులో పేరుపొందిన బందిపోట్ల దురాగతాలు సమిష్టిగా నిలిపివేసే చర్యలు తీసుకునేందుకు బీహార్, నేపాలు పోలీసు అధికారులు మధ్య సంపూర్ణ అంగీకారం కుదిరిందని, కాట్మండూలోని భారత రాయబార కార్యాలయం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

*లక్స్ నా చర్మ సౌందర్యంకోసం దివ్యమైన సబ్బు*అన్నది కాంచన


కాంచనకున్నట్టే మీకున్నుచర్మసౌందర్యం అమూల్యం....
ఆ సాధనయే దానికి తగినది!
లక్స్ టాయ్‌లెట్ సబ్బు సినీతారలకు సౌందర్యమునిచ్చే శుద్ధమైన, నాణ్యమైన సబ్బు
తెలివులోను, నాణ్యతలోను వానవెల్లి రంగుల్లోను వున్నది
హిందుస్థాన్ లీవర్ వారి వస్తువు
లింటాస్-LTS. 190-133 TI

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S, Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar. Vijayawada-3. Editor : S. Sambhu Prasad.
Phone. Vijayawada 2667 & 2660.

"కాళ్ళవలపే, పదేపదే పిలిచే... మదిలో మల్లెలు విరిసే!!!"
3 వ. వారం
ఏనోట విన్నా! ఎక్కడ చూచినా ఎవరు చెప్పినా ఇదేమాట
బాగుంది - బాగుంది
పద్మనాభం సమర్పించు
రేఖా-మురళి ఆర్ట్స్
దేవత
దర్శకత్వం: K. హేమాంబరధర రావు
నిర్మాత: B. పురుషోత్తం
"మావూరు మదరాసు నాపేరు రామదాసు"
"మావూరు బొంబాయి నాపేరు రాధాబాయి"
వాణీ రిలీజ్
VIJAYA PUBLICITIES